
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



నల్లగొండ

5 | గురువారం 14 ఆగస్టు 2025

గరిష్ఠం 29.0
కనిష్ఠం 22.2

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.90 (308.7614)	2,69,445	2,28,141
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.90 (3.91)	13,254	13,254
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	170.8313 (39.5517)	3,45,381	3,63,339

చికెన్ ధరలు	లైవ్ : రూ.117	డ్రెస్ : రూ.170	స్కిన్‌లెస్ : రూ.196

గురుకులాల్లో భోజనం ఎలా?



- నిత్యావసర సరుకుల సరఫరా నిలిపేసిన కాంట్రాక్టర్లు
- వంట ఏజెన్సీ నిర్వాహకులు సైతం సమ్మెలో..
- జీవో 17ను రద్దు చేయాలని డిమాండ్

పలు ప్రభుత్వ సంక్షేమశాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలకు నిత్యావసర సరుకుల సరఫరాను నిలిపివేస్తూ కాంట్రాక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో బుధవారం నుంచి సరుకుల సరఫరా నిలిచింది. కూరగాయలతో పాటు నిత్యావసర సరుకులు, చికెన్ సరఫరాను నిలిపివేస్తూ కాంట్రాక్టర్లు సమ్మె బాట పట్టారు. ప్రధానంగా జీవో 17ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకే ప్రయోజనం చేకూరేలా జీవో 17లో నిబంధనలు రూపొందించారని చిన్న కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

● ఆంధ్రజ్యోతి, నల్లగొండ

సంక్షేమశాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఇతర పదార్థాల సరఫరా కాంట్రాక్ట్ నిబంధనలను ప్రభుత్వం ఇటీవల మార్పు చేసింది. ఈ నిబంధనలు కేవలం పెద్ద కాంట్రాక్టర్లకే ప్రయోజనం చేకూరేలా ఉన్నాయని చిన్న కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిబంధనలను మార్చాలని, లేదంటే ఈ నెల 13వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని చిన్న కాంట్రాక్టర్లు ఇటీవల కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నూతన నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లపై ప్రభావం చూపుతున్నాయని, పాత టెండర్ విధానాన్నే కొనసాగించాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సరుకుల సరఫరా కాంట్రాక్టర్లతోపాటు వంట ఏజెన్సీ నిర్వాహకులు సైతం ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో బుధవారం గురుకులాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అధికారులు వంట చేయించి విద్యార్థులకు వడ్డించినట్టు సమాచారం. కొన్ని గురుకులాల్లో అటెండర్లతో వంటలు చేయించినట్టు సమాచారం. జిల్లా వ్యాప్తంగా 45 గురుకులాలు ఉండగా, అంతటా ఇదే పరిస్థితి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు కూరగాయలు, పండ్లు, చికెన్, వంట ఏజెన్సీల ఎంపికలో నిబంధనలను మార్చింది. వంటకు ఉపయోగించే సరుకులను జిల్లా యూనిట్‌గా, కూరగాయలు, పండ్లు, చికెన్‌ను మండల యూనిట్‌గా కాంట్రాక్ట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు క్యాటరింగ్ కాంట్రాక్ట్ జిల్లా కొనుగోలు కమిటీ నిర్ణయించిన ధరలకు సరుకుల సరఫరా కోసం టెండర్లను ఆహ్వానించింది.



ప్రభుత్వ నిర్ణయంతో ఆందోళన

ప్రభుత్వం నూతనంగా టెండర్ నిబంధనల్లో మార్పులు చేయడంతో సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ఆందోళన బాటపట్టారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రమే ఉపయోగపడే విధంగా ప్రభుత్వం నిర్ణయం ఉందని, చిన్న కాంట్రాక్టర్లకు ఆ స్తోమత లేదని వాదిస్తున్నారు. టెండర్లు దక్కించుకోవాలంటే రూ.3కోట్లకు పైగా టర్నోవర్ ఉండటంతో పాటు జీఎస్టీ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ఐదేళ్ల వ్యాపార అనుభవం, ఐటీ రిటర్న్ చెల్లించి ఉండాలనే నిబంధన విధించారు. అదే సమయంలో పండ్లు, కూరగాయల సరఫరా కాంట్రాక్ట్‌ను ఒక్కరికే ఇవ్వనున్నారు. దీనిపై చిన్న కాంట్రాక్టర్లు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. జిల్లా, మండల స్థాయిలో సరుకులు సరఫరా చేయాలంటే పెట్టుబడి పెద్ద మొత్తంలో అవసరం. కోట్లల్లో పెట్టుబడి పెట్టే స్థాయి

మిగతా 8వ పేజీలో...

ముసురేసింది

- పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు
- పత్తి, వరి పైర్లకు ప్రయోజనం
- సాగర్ 26 గేట్ల ఎత్తివేత
- మూసీ ఏడు గేట్ల ద్వారా దిగువకు నీరు

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల ముసురుతో కూడిన వర్షం కురుస్తోంది. బుధవారం సాయంత్రం 5గంటల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. జిల్లా కేంద్రమైన నల్లగొండ పట్టణంలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేని వర్షంతో జనజీవనం స్తంభించింది. ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చాలా చోట్ల లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద చేరింది. అత్యధికంగా దామరచర్ల మండలంలో 7.72సెం.మీ వర్షపాతం నమోదైంది. మిర్యాలగూడలో 6.33సెం.మీ, త్రిపురారంలో 5.68, నకిరేకల్‌లో 4.05, కేతేపల్లిలో 3.43, నల్లగొండ పట్టణంలో 3.13సెం.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా 3సెం.మీ సగటు వర్షం కురిసింది. ఈ నెల 1వ తేదీ నుంచి బుధవారం వరకు 25.08సెం.మీ సాధారణ వర్షపాతానికి 33.94సెం.మీ వర్షపాతం నమోదైంది. ఈ నెలలో ఇప్పటి వరకు 3.53సెం.మీ అధిక వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలతో వరితో పాటు పత్తి పంటలకు ప్రయోజనం చేకూరనుంది. చాలా చోట్ల వరి తెగుళ్ల ఆశిస్తున్న నేపథ్యంలో కురుస్తున్న వర్షాలతో తెగుళ్లబారి నుంచి బయటపడే అవకాశం ఏర్పడింది. అదేవిధంగా పలు ప్రాంతాల్లో వర్షాలతో దుక్కులు దున్ని నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. దీంతో ఆయకట్టుతో పాటు నాన్ ఆయకట్టులో వరి విస్తీర్ణం భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈసారి వర్షాలు ఆలస్యంగా కురుస్తుండటంతో పత్తి చేలపై ప్రభావం చూపుతుందని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలతో పత్తి పంటకు జీవం పోసినా, దిగుబడులపై మాత్రం ప్రభావం చూపించే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో యూరియాతోపాటు ఇతర ఎరువుల అవసరాలు పెరగనున్నాయి. ఆగస్టు మాసంలో 20వేల మెట్రిక్ టన్నులకు పైగా యూరియా అవసరమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. వర్షాల నేపథ్యంలో పత్తి, వరికి రైతులు అధికంగా యూరియా వినియోగించనున్నారు. దీంతో వ్యవసాయశాఖ అప్రమత్తమైంది. రైతుల అవసరం మేరకు యూరియాను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంది.



నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

7

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండక్రైం, నల్లగొండ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. బుధవారం ఎన్జీ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డ్రగ్స్ తీసుకుంటే శరీరంలో డోపమైన్ అనే రసాయనం విడుదలై తాత్కాలిక ఆనందం కలిగినా, నరాల్లోని కణజాలం దెబ్బతింటుందన్నారు. స్నేహితులు, దగ్గరి వ్యక్తుల ద్వారా యువతకు, విద్యార్థులకు డ్రగ్స్ అలవాటవుతోందని, దానికి నో చెప్పడానికి వెనకాడవద్దన్నారు. కార్యక్రమంలో ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాఘవరావు, ఎస్ఐ వై.సైదులు, సుధాకర్, బొజ్జ అనిల్‌కుమార్, ఏ.మల్లేశం, వెంకట్‌రెడ్డి, కోటయ్య, పాల్గొన్నారు. అదేవిధంగా కనగల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ సైదులు కుటుంబ సభ్యులకు 'చేయూత' కింద రూ.2లక్షల చెక్కును అందజేశారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

జడ్పీ సీఈవో శ్రీనివాసరావు



వేములపల్లి పీహెచ్‌సీని తనిఖీచేస్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాసరావు

వేములపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జడ్పీ సీఈవో డి.శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది ప్రతీ రోజు గ్రామాల్లో పర్యటిస్తూ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, భవిత కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో డి.జితేందర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సుచరిత, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీనసుజాత, ఫార్మసిస్ట్ గీతావాణి, నరేష్, నరేందర్, నాగమణి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీకే ఎరువులను విక్రయించాలి

జేడీఏ శ్రవణ్‌కుమార్



రైతు బీమా దరఖాస్తులను తీసుకుంటున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

దామరచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసిన మాట్లాడారు. ఎవరైనా నకిలీ ఎరువులను విక్రయించినట్లు గుర్తిస్తే తక్షణమే సమాచారం అందించాలని రైతులకు సూచించారు. అనంతరం రైతు బీమా పథకం దరఖాస్తులను తీసుకొని పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్, ఏఈవోలు పార్వతి, ప్రియాంక, సైదులు, తదితరులు ఉన్నారు.

ఏఎమ్మార్పీ ఐదో యూనిట్‌కు నిధులు ఇవ్వండి

- మంత్రి ఉత్తమ్‌కు శాసనమండలి చైర్మన్ గుత్తా లేఖ



నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఏఎమ్మార్పీ హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకం ఐదో యూనిట్ ఏర్పాటుకు రూ.148.30కోట్ల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి లేఖ రాశారు. బుధవారం ఆ లేఖను విడుదల చేశారు. 2024న నవంబరు 26న ఇంజనీర్ ఇన్ చీఫ్ (జనరల్), ప్రభుత్వ ఎత్తిపోతల పథకాల సలహాదారు, నల్లగొండ చీఫ్ ఇంజనీర్‌తో కలిసి ఏఎమ్మార్పీ లింక్‌కెనాల్, సిస్టర్న్ రిజర్వాయర్‌ను సందర్శించారని, అక్కడ ఐదో యూనిట్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ డిసెంబరులో నోట్ ఇచ్చారన్నారు. ఐదో యూనిట్ ఏర్పాటుకు రూ.148.30కోట్ల ప్రతిపాదనలకు పరిపాలన అనుమతుల మంజూరు కోరుతూ 2025లో మే నెలలో ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రతిపాదనలు సమర్పించారని లేఖలో పేర్కొన్నారు. ఏఎమ్మార్పీ వద్ద ప్రస్తుతం ఉన్న నాలుగు యూనిట్ల ద్వారా నాగార్జునసాగర్ నీటిమట్టం 590 అడుగుల వద్ద ఉన్నప్పుడు పూర్తిసామర్థ్యం మేరకు 2,400 క్యూసెక్కుల నీటిని తీసుకునే వీలుంటుందని, అదే 530 అడుగులకు నీటిమట్టం పడిపోయినప్పుడు కేవలం 1,800క్యూసెక్కుల నీరు మాత్రమే తీసుకోవాల్సి వస్తోందన్నారు. తాజా ప్రతిపాదనల ప్రకారం ఐదో యూనిట్ ఏర్పాటు చేస్తే సాగర్‌లో నీళ్లు తక్కువగా ఉన్నప్పుడు సైతం పూర్తిసామర్థ్యం మేర 2,400 క్యూసెక్కుల నీరు తీసుకుంటే వీలు ఉంటుందన్నారు. ఏఎమ్మార్పీ కింద ప్రతిపాదిత ఆయకట్టుతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిత్యం 262 క్యూసెక్కుల నీటిని నేరుగా కోదండాపూర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు పంపించాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వవచ్చన్నారు. మొత్తంగా ఈ పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో 3.20లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు, హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నాలుగు యూనిట్లు సరిపోవడం లేదన్నారు. దీనికి తోడు నాలుగింటిలో ఒక మోటర్ తరచూ మరమ్మతులకు గురవుతోందని, మూడు యూనిట్లే నడుస్తుండటంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరివ్వలేని పరిస్థితి ఉందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రూ.148.30కోట్లతో ప్రతిపాదించిన ఐదో యూనిట్‌కు పరిపాలన అనుమతులు ఇచ్చి యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. తక్కువ ఖర్చుతో 3.20లక్షల ఎకరాల ఆయకట్టును పరిరక్షించే ఈ యూనిట్ తక్షణం ఏర్పాటుకు మంత్రి చొరవ తీసుకోవాలని మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి లేఖలో కోరారు.

జిల్లాకు మంత్రి జగదీష్‌రెడ్డి చేసిందేమీలేదు

- మంత్రులను విమర్శిస్తే సహించేది లేదు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం కావాలి
- ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, చిత్రంలో గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల మంత్రిగా పనిచేసిన జగదీష్‌రెడ్డి జిల్లాకు ఏం చేయని దద్దమ్మ అని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ విమర్శించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషిని జీర్ణించుకోలేక జగదీష్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 18నెలల పాలనలో జిల్లా అభివృద్ధిపై జగదీష్‌రెడ్డి చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నాయకులే అసలైన దద్దమ్మలని, ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పాలన సాగించిన బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌ది ఫాంహౌస్ పాలన అయితే కాంగ్రెస్‌ది ప్రజాపాలన అన్నారు. ఆ పార్టీకి చెందిన కల్వకుంట్ల కవితనే జగదీష్‌రెడ్డిని లిల్లీపుట్ అంటూ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. జగదీష్‌రెడ్డి వల్లే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ నాశనమైందని కవిత అనలేదా అని ప్రశ్నించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోటి రూపాయలు సొంత నిధులతో కాల్వల్లో చెట్లను, పూడికలు తీయించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో భూదందాలు, ఇసుక దందాలు, కంకర దందాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు, సన్నబియ్యం ఇస్తోందన్నారు. డిండి, ఏదుళ్ల ప్రాజెక్టుకు వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కత్తుల కోటి, రాంరెడ్డి, మామిడి కార్తీక్, పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి



నల్లగొండ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు నిరసనగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ప్రపంచ పెద్దన్నగా ట్రంప్ వ్యవహరిస్తూ పలు దేశాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఎండి.సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కృష్ణారెడ్డి, అవుట రవీందర్, దండంపల్లి సరోజ, మన్నెం భిక్షం, పోలే సత్యనారాయణ, కోట్ల అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈనెల 15న ఉదయం 9.30 గంటలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. పతాకావిష్కరణ అనంతరం ప్రజలను ఉద్దేశించి సందేశం వినిపిస్తారని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల శకటాల ప్రదర్శన అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను, పథకాల లబ్ధిదారులకు ఆస్తులను మంత్రి పంపిణీ చేసి ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శిస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులకు ఇప్పటికే కేటాయించిన విధుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ప్రధానంగా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శ ఇచ్చే విద్యార్థులు 9గంటల లోపు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకునేలా చూడాలని డీఈవోను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముఖ్య అతిథులకు పంపించాలని ఆర్డీవోను ఆదేశించారు. వర్షాలతో ఇబ్బందిలేకుండా రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటుచేయాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

డీఈవో భిక్షపతి



మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

చిట్యాల, కట్టంగూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి, ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి నీటితో వంట పాత్రలను శుభ్రపరచాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై ఎఫ్ఆర్ఎస్ హాజరు, టీచర్ డైరీ, పీరియడ్ ప్లాన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిబంధనలు పాటించకపోతే శాఖపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంఈవో సైదానాయక్, ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి, తదితరులు ఉన్నారు. కట్టంగూరులో నిర్వహించిన మండలస్థాయి బోధనోపకరణాల మేళాను డీఈవో సందర్శించారు.

నీటిపారుదల సీఈగా

అజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



అజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నీటిపారుదలశాఖ అధికారులు

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదలశాఖ రెగ్యులర్ చీఫ్ ఇంజనీర్‌గా వి.అజయ్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేయగా, ఆయన బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని గంధవారిగూడెం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకోగా, నాగార్జునసాగర్ డ్యాం పర్యవేక్షణ ఇంజనీర్ బీవీ.మల్లికార్జున్‌రావు, డిండి సర్కిల్ ఎస్ఈ గోగం శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ రాజారత్నం, పలు డివిజన్ల ఇంజనీర్లు శుభాకాంక్షలు తెలిపారు.

శునక బెడద.. అప్రమత్తత ఎలా?

● వీధి కుక్కలపై సుమోటోగా స్పందించిన సుప్రీంకోర్టు ● దేశవ్యాప్తంగా చర్చ ● పెంపుడు కుక్కలతో అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



మిర్యాలగూడ పట్టణంలోని ఓ వీధిలో తిరుగుతున్న కుక్కలు

దేశ రాజధానిలో పెరిగిన వీధి కుక్కల బెడదపై సుమోటోగా స్పందించిన దేశ అత్యున్నత న్యాయస్థానం కుక్కలు కనిపించకుండా చేయాలని అధికారులను ఆదేశించింది. వాటన్నింటినీ తక్షణమే షెల్టర్లకు తరలించాలని పేర్కొంది. తరలింపు ప్రక్రియకు అడ్డుపడే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ సూచించింది. కుక్క కాటుతో వ్యాపించే రేబిస్ వ్యాధితో ఆత్మీయులను కోల్పోయిన వారికి తెచ్చి కుటుంబ సభ్యులకు జంతు ప్రేమికులు అందించగలరా..? అని కూడా ప్రశ్నించింది. ముంబైలో 90వేలకు పైగా కుక్కలు, బెంగళూరులో 70వేలకు పైగా ఉండగా, రాష్ట్రంలో 4లక్షల కుక్కలు ఉన్నట్లు సమాచారం. (ప్రభుత్వం హైకోర్టుకు తెలిపిన వివరాల ప్రకారం కుక్కల సంఖ్య 3,79,156). 2024లో దేశవ్యాప్తంగా 37లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. రేబీస్ కారణంగా ప్రతిఏటా 22వేల మంది చనిపోతున్నారు.

● (ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

రేబిస్ ఒక్కటే కాదు సుమా..

కుక్కకాటుకు చెప్పు దెబ్బ అనే సామెత నానుడిలో ఉన్నా.. కుక్క కరిస్తే బొడ్డు చుట్టూ సూదు వేయించుకునే వారు. కానీ మానవ మందుల తరహాలోనే కుక్కల మెడిసిన్ తయారీలోనే మార్పులు వస్తున్నాయి. అయితే కుక్క కరవడం కారణంగా రేబీస్ వ్యాధి మాత్రమే సోకుతుందనుకోవడం సరికాదంటున్నారు వెటర్నరీ వైద్యులు. కేనైన్ డిస్టెంపర్, పార్వో, ఇతర బ్యాక్టీరియల్స్ వైరల్స్ సోకే ప్రమాదముందంటున్నారు.

ఏబీసీ కార్యక్రమాలతో..

కుక్కల సంఖ్య నియంత్రించేందుకు ప్రభుత్వం యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) కార్యక్రమాలు అమలు చేస్తోంది. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ యాక్ట్(1960)ను అనుసరించి కుక్కలకు శస్త్రచికిత్స (న్యూటరైజేషన్) చేసి వ్యాక్సినేషన్ చేస్తారు. కుక్కల సంఖ్యను సరళీకృతంగా నియంత్రించేందుకు చేపట్టిన ఈ విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది.

స్థానిక సంస్థలకు బాధ్యతలు

కుక్కల నియంత్రణ చర్యలు కొనసాగిస్తూనే ఉంది భారత ప్రభుత్వం. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన సంస్థలతో పాటు శునక నియంత్రణ బాధ్యతలను స్థానిక సంస్థలకు అప్పగించింది. కార్పొరేషన్లతో పాటు మునిసిపల్ కేంద్రాలు, గ్రామపంచాయతీలు కుక్కల నియంత్రణకు జనరల్ ఫండ్ వినియోగంతో చర్యలు చేపడుతున్నారు. కుక్కల సంరక్షణ, నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర చెప్పుకోదగినదే.

అప్రమత్తంగా ఉండాల్సిందే..

ఇటీవల కాలంలో పెట్ ప్రేమికులు పెరుగుతున్నారు. అయితే ఆయా జంతువుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముందంటున్నారు పశు వైద్యులు. శ్వాసకోస వ్యాధితో ఇబ్బంది పడేవారు కుక్కలకు వీలైనంత దూరంగా ఉండాలంటున్నారు. చిన్నపిల్లలను కుక్కలకు దూరంగా ఉంచాలని, పెంపుడు కుక్కే కదా అని పిల్లలు పెట్టిన తరుణంలో తల్లి కుక్క వద్దకు నేరుగా వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా కుక్కలకు వ్యాక్సిన్లు, నట్టల మందులు వేయించడంతో పాటు బయట కుక్కలను కలవనీయొద్దంటున్నారు. కాలక్షేపానికి కుక్కలను పెంచుకోవద్దని సూచిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో శునకాలు ఎక్కువే

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శునక బెడద అధికంగానే ఉంది. యాదాద్రి జిల్లాలో 19 నెలల్లో 16,612 మందికి కుక్క కాటు బారిన పడినట్లు లెక్కలు చూపుతుండగా, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో నమోదైన కేసుల వివరాలు అస్పష్టంగా ఉన్నాయి. మిర్యాలగూడ వెటర్నరీ హాస్పటల్ పరిధిలో 999 కుక్కలున్నట్లు వైద్యులు తెలిపారు. నమోదవుతున్న కుక్క కాటు కేసుల్లో అత్యధికులు చిన్నపిల్లలే కావడం ఆందోళన కలిగించే విషయమే. సందులు, గొందుల్లో పదుల సంఖ్యలో సంచరిస్తున్న వీధి కుక్కలు ఒంటరిగా వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. రహదారిలో వెళ్తున్న ద్విచక్ర వాహన దారులను కరుస్తూ, కార్లపై ఎగబడుతూ భయాందోళనలు కలిగిస్తున్నాయి.





అప్రమత్తంగా ఉండాల్సిందే



కుక్కల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాల్సిందే. వీధి కుక్కలు గుంపులుగా ఉంటే అటుగా వెళ్లొద్దు. పొరపాటున కుక్క కాటుకు గురైతే డెటాల్ లేదా సబ్బుతో శుభ్రం చేసుకుని, వెంటనే వైద్యుడిని కలిసి చికిత్స తీసుకోవాలి. పెట్ డాగ్స్‌ను పెంచుకునే వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. వాటిని ఆరోగ్యంగా ఉంచుకో వాలి. యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేయించి చేతులు దులుపుకోకుండా వాటి పెంపకం పట్ల అవగాహన పెంచుకోవాలి. కుక్క కాటుతో రేబిస్ మాత్రమే కాకుండా ఇతర వ్యాధులు ప్రబలే ఆస్కారముంది.

● శంకర్‌రావు, వెటర్నరీ డాక్టర్, మిర్యాలగూడ.

కుక్కల నియంత్రణకు చర్యలు



పట్టణంలో కుక్కల బెడద అధికంగానే ఉంది. అన్ని వార్డుల నుంచి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో డాగ్ క్యాచర్స్‌ను పిలిపించి వ్యాక్సినేషన్ చేయిస్తున్నాం. ప్రతీ మూడు మాసాలకోసారి ఈ ప్రక్రియ సాగుతుంది. ప్రజలు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా కాలనీలో వీధి కుక్కలు ఎక్కువగా ఉంటే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలి. పెంపుడు కుక్కలు పెంచుకునే యజమానులు జంతు చట్టాలను అనుసరించాలి.

● గణవేణి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్, మిర్యాలగూడ.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



కేతేపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ జాగృతి నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని బీమారం గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అంతకుముందు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, బీమారం మాజీ సర్పంచ్ బడుగుల శ్రీనివాసయాదవ్, పార్టీ నాయకులు బీ.సురేష్, బీ.నాగేశ్వరరావు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచకపోవడం నమ్మించి మోసం చేయడమేనన్నారు. సాగు అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో లేకుండా పోయిందన్నారు.

ఎంజీయూ స్నాతకోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీసీ అల్తాఫ్‌హుస్సేన్

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సెప్టెంబరులో నిర్వహించే స్నాతకోత్సవానికి హాజరు కావాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరినట్లు ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించిన నివేదికను వీసీ అందజేశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని పరిణామాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వీసీ వెంట రిజిస్ట్రార్ అల్వాల రవి, సీఈవో జీ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌ను సందర్శించిన హౌసింగ్ సీఈ



బుద్ధవనంలో కుటుంబసభ్యులతో హౌసింగ్ సీఈ చైతన్యకుమార్

నాగార్జునసాగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హౌసింగ్ శాఖ సీఈ చైతన్య కుమార్ కుటుంబ సమేతంగా ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను బుధవారం సందర్శించారు. నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన సాగర్‌కు చేరుకున్నారు. సాగర్‌లోని ప్రధానం డ్యాం, డ్యాలరీ, జలవిద్యుత్ కేంద్రం, నాగార్జునకొండ, బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం విశేషాలను పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ వారికి వివరించారు. కార్యక్రమంలో బుద్ధవనం ఈవో శాసన, మేనేజర్ రవిచంద్ర, జిల్లా హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఈ నాగేందర్, ఏఈ మేఘన, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు వాలీబాల్ జట్ల ఎంపిక పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్-15 బాలబాలికల పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పోటీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో ఎస్‌జీఎఫ్ రాష్ట స్థాయి నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 2010 జనవరి 1 నుంచి 2013 మధ్యలో జన్మించిన బాలబాలికలు అర్హులని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి దగ్గుబాటి విమల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో పాల్గొనేలా పీఈటీలు చొరవ తీసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9948987026 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మట్టపల్లి ఆలయం ఆవరణలోకి నీరు



మట్టపల్లి ఆలయ ఆవరణలో చేరుతున్న లీకేజీ నీరు

మఠంపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం ఆవరణలోకి అడుగు మేర నీరు చేరింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద వస్తుండటంతో క్రస్ట్‌గేట్లను ఎత్తి లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆ నీరంతా పులిచింతల ప్రాజెక్టుకు వస్తోంది. దీంతో ప్రాజెక్టులో నీటినిల్వలు గరిష్ఠస్థాయికి చేరాయి. ఈ క్రమంలో ఆలయం ఆవరణలోకి కరకట్ట నుంచి లీకవుతూ నీరు వచ్చి చేరుతోంది.

36 టీఎంసీలు నీటి నిల్వ ఉంటే...

పులిచింతల ప్రాజెక్టుకు వరద క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టులో 32 టీఎంసీ నీటి నిల్వ ఉంటే పుష్కర ఘాట్లు, ఆలయ మెట్లు మునుగుతాయి. 36 టీఎంసీలు నీటినిల్వ చేస్తే ఆలయం చుట్టూ నిర్మించిన కరకట్ట ద్వారా లీకవుతూ వరద నీరు ఆవరణలోకి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 39 టీఎంసీ నీటి నిల్వ ఉంది. దీంతో దేవాలయం వద్ద కరకట్టకు సుమారు ఏడు అడుగుల మేర నీరు చేరింది. దీంతో ఆలయ ప్రాంగణంలోకి అడుగు మేర వరద నీరు చేరింది. ఈ నీటిని ఆలయ నిర్వాహకులు రెండు మోటర్ల ద్వారా బయటకు పంపిస్తున్నారు.

నాలుగేళ్ల కిందట

మట్టపల్లి ఆలయానికి మరోసారి వరద ముప్పు తప్పదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. 2020లో వరదలకు గర్భగుడి గుహ సగం వరకు నీరు చేరింది. ఆగస్టు 12 నుంచి 26వరకు మట్టపల్లి ఆలయం వరదకు గురికాగా నాలుగు రోజుల పాటు స్వామివారు నీటిలో మునిగిపోగా పూజరులు, అర్చకులు మెడ వరకు చేరిన నీటినిల్వలో నడుస్తూ గర్భగుడిలోకి వెళ్లి అర్చిత సేవలు పూర్తి చేశారు. మరోసారి ఆ ప్రమాదం పొంచి ఉందన్న భయాందోళన స్థానికుల్లో నెలకొంది.

పోస్టుమాస్టర్‌పై కేసు నమోదు

అడ్డగూడూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : డిపాజిటర్లను మోసం చేసిన పోస్ట్‌మాస్టర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన మాలోతు దుర్గాప్రసాద్ అడ్డగూడూరు మం డలంలోని డీ రేపాక గ్రామ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా పనిచేశాడు. 2022 నుంచి అక్టోబరు 17 నుంచి 2023 వరకు విధులు నిర్వర్తించాడు. ఆ సమయంలో ఐదుగురికి సంబంధించిన రూ.53 వేల డిపాజిట్లను సొంత అవసరాలకు వాడుకుని వారిని మోసగించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

యాదగిరిగుట్టకు ఎన్డీఆర్ఎఫ్ బృందం



పరికరాలను సిద్ధం చేసుకుంటున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం

యాదగిరిగుట్ట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో యాదాద్రిభువనగిరి జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించినందున సుశిక్షితులైన ఎన్డీఆర్ఎఫ్ సహాయ బృందం మూడు రోజుల పాటు యాదగిరిగుట్టలో సేవలు అందించనుంది. ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోన్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో అగ్నిమాపక కేంద్రానికి బుధవారం ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు నిర్వహణ) బృందం చేరుకుంది. యాదగిరిగుట్ట దేవస్థాన పాత గోశాల ప్రాంగణంలోని అగ్రిమాపక కేంద్రంలో ఈ బృందానికి ఏర్పాట్లుచేశారు. ఈ బృందంలో ఇద్దరు స్టేషన్ ఫైర్ అధికారులు, నలుగురు లీడింగ్ ఫైర్‌మన్లు, 14 మంది ఫైర్‌మన్లు ఉన్నారు. వీరంతా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే యంత్ర పరికరాలతో శిక్షణ పొందారు. విపత్తులను ఎదుర్కొనేందుకు సిబ్బందికి కావాల్సిన అత్యాధునిక పరికరాలు కేంద్రానికి చేరుకున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి కే. మధుసూదన్‌రావు తెలిపారు. ఇందులో ఎక్యూమట్స్, రెండు రెస్క్యూ బోట్లు, రెస్క్యూరోప్స్, లైఫ్ జాకెట్స్, విక్టిమ్ లోకేటింగ్ కెమెరా, కట్టర్లు, రెండు ఎన్డీఆర్ఎఫ్ వాహనాలతోపాటు ఆధునిక పరికరాలు వచ్చినట్లు వివరించారు. వరద నీటిలో ధరించేందుకు వాటర్ ప్రూఫ్ జాకెట్లు, ట్రౌజర్లు, బెర్ముడా, డుంగారి డ్రెస్, ఎల్ ఈడీ హెడ్‌లైట్‌తో కూడిన హెల్మెట్, ఫేస్ షీల్డ్, మాస్కు వంటి అధునాతన పరికరాలు ప్రత్యేకంగా సిబ్బంది కోసం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలకు సంబంధించిన సమాచారం సమీపంలో ఫైర్ స్టేషన్లకు అందించాలని కోరారు. సమాచారం అందించేందుకు ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా ఉండి బృందం సేవలు వినియోగించుకోవాలన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు



గుట్టలో కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో బుధవారం నిత్యపూజలు వైభవంగా నిర్వహించారు. స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టామూర్తులను అభిషేకించి తులసీదళాలతో సహస్రనామార్చనలు చేశారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి నిత్యతిరుకల్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం, అంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్యపూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో రుద్రహవనం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.15,69,845 ఆదాయం సమకూరినట్లు ఈవో వెంకట్రావు తెలిపారు.

మట్టపల్లిలో వైభవంగా

మఠంపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనృసింహుని ఆలయంలో స్వామి, అమ్మవార్లకు బుధవారం విశేష అర్చనలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అష్టోత్తర నామార్చనలు సుదర్శన హోమాలు చేపట్టారు. ఆంజనేయస్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన జరిగింది. నిత్యకల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. క్షేత్రంలోని శివాలయంలోనూ ఏకాదశ రుద్రాభిషేకం, పూజలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, అర్చకులు పాల్గొన్నారు.

వరికోత మిషన్ చోరీ యత్నం

చిలుకూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని సీతారాంపురం గుట్టలో వరికోత మిషన్ చోరీకి యత్నించిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత యాసంగి సీజన్‌లో వరికోతల కోసం వచ్చిన చైన్‌మిషన్ మరమ్మతులకు గురికావడంతో కోదాడ-జడ్చర్ల రహదారికి సమీపంలోని సీతారాంపురం గుట్టలో ఉంచారు. జనసంచారం తక్కువగా ఉండటంతో బుధవారం రాత్రి వరికోత మిషన్‌ను చోరీ చేసేందుకు క్రేన్, ట్రాలీ ఆటోతో చేరుకున్న నిందితులు వరి కోత మిషన్ భాగాలను విడగొట్టే సమయంలో సమీపంలోని రైతులు గమనించారు. ఆ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేసినట్లు ఎస్ఐ తెలిపారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని క్రేన్, ట్రాలీ ఆటోలను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపారు.

నాట్లు వేస్తూ ..గుండెపోటుకు గురై..



రామారావు మృతదేహం

కోదాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పొలంలో నారు వేసేందుకు వెళ్లిన ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని దొరకుంట గ్రామంలో జరిగింది. రూరల్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ గోలి రామారావు(46) గ్రామశివారులోని పొలానికి నారు వేసేందుకు వెళ్లాడు. పొలంలో నారు వేస్తుండగానే గుండెపోటుకు గురై పొలంలో పడిపోయాడు. కొద్దిసేపటి తర్వాత అక్కడికి వెళ్లిన స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించేలోగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రామారావు భార్య పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



పద్మయ్య (ఫైల్‌ఫొటో)

తుంగతుర్తి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జరిగింది. ఎస్ఐ కాంత్రికుమార్ తెలిపిన వివరాల ప్రకారం అన్నారం గ్రామానికి చెందిన బుర్ర పద్మయ్య(62) సోమవారం తుంగతుర్తికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. అన్నారం ఎక్స్‌రోడ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పద్మయ్యకు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నల్లగొండ క్రైం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. గడియారం సెంటర్‌లో బుధవారం సాయంత్రం ఓ సెల్‌ఫోన్ దుకాణం వద్ద 45 నుంచి 50 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్నిగుర్తించి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు నల్లగొండ వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో సెల్‌నెంబర్ 8712670141, ఎస్ఐ సెల్ నెంబర్ 8096849380, స్టేషన్ ఫోన్ నెంబర్ 8712531330కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఆత్మకూరు(ఎస్), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం పాతసూర్యాపేట గ్రామంలో మంగళవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఎడవల్లి మల్లయ్య ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో నిద్రలో ఉన్న కుటుంబ సభ్యులు మేల్కొని బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపటిలోనే ఇంటితో పాటు వంట సామాగ్రి, దుస్తులు, ధాన్యం పూర్తిగా కాలి బూడిదయ్యాయి. బుధవారం సమాచారం తెలుసుకున్న ఆర్డీవో వేణుమాధవ్, తహసీల్దార్ అమీన్‌సింగ్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడికి 45 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్‌రెడ్డి, యాకుబ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి



బొమ్మకల్లులో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ శివాజీ, డీఈ శ్రీనివాసాచారి, డీఈ కృష్ణారావు

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ సరఫరాలో ఏర్పడే సమస్యలను పరిష్కరించడంతో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీ.శివాజీ సూచించారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, మాడ్గులపల్లి మండలాల పరిధిలోని సబ్‌స్టేషన్లను డీఈ శ్రీనివాసాచారితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ఇలాంటి పరిస్థితుల్లో సిబ్బంది ప్రతిష్ఠాత్మకంగా వ్యవహరించి విద్యుత్ సరఫరాను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలన్నారు. బ్రేక్‌డౌన్ సందర్భంలో వినియోగదారులకు ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా సమష్టి కృషితో పనిచేయాలన్నారు. అవసరమైన సామాగ్రిని సైతం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షంలో విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టే సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలగడప వద్ద మూసీనది ప్రవాహాన్ని పరిశీలించి, వరద తీవ్రత మరింతగా పెరిగితే విద్యుత్ సరఫరాలో ఏర్పడే ఇబ్బందులు, గతంలో జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను నెలరోజుల్లో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట టెక్నికల్ డీఈ కృష్ణారావు, ఏడీఈలు రవీందర్‌రెడ్డి, రవికుమార్, ఏఈలు మణిదీప్, అమర్‌సింగ్, మహేష్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

నవ్య
కుటుంబ కదంబం
గురువారం
14 ఆగస్టు 2025






"విదేశీయుల పాలన నుంచి భారతదేశ విముక్తి లక్ష్యంగా సాగిన పోరాటాలు, ఉద్యమాలు, మహనీయుల త్యాగాల ఫలితం ఈనాడు మనమంతా అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు. తెలుగు నేల మీద సంఘ సంస్కరణోద్యమం, జాతీయోద్యమం కలగలిసి... మానవీయ విలువలకు పట్టంకట్టిన అద్భుతమైన కాలం అది. ఆ మహత్తర ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షులు మాత్రమే కాదు, అందులో భాగస్వాములు... గుత్తా జవహరీబాయి, రావూరి మనోరమ, ఏటుకూరి కృష్ణమూర్తి. 'స్వరాజ్యం మా జన్మహక్కు.' అని నినదించి జైలుకు వెళ్లిన, ఆ ముగ్గురు స్వాతంత్ర్య సమరయోధులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నవ్య' పలకరించింది.

ఆ త్యాగాలకు ఏదీ విలువ?

రహస్యంగా పత్రికలు బట్వాడా చేశా...

- ఏటుకూరి కృష్ణమూర్తి, 104 ఏళ్లు

"సామాజిక మార్పును కోరే కమ్యూనిస్టులే కలసి పని చేయలేకపోతున్నారు. ఇక సామాన్యులు ఐకమత్యంతో ఉండాలని కోరుకోవడం అత్యాశ అవుతుందేమో. గుంటూరు టౌన్ హైస్కూల్లో ఎస్ఎల్‌సీ చదువుతున్న రోజుల్లో 'క్విట్ ఇండియా' ఉద్యమానికి మద్దతుగా మేము నిరసన సభ నిర్వహించాం. కొందరు స్నేహితులం కలసి లాలాపేట పోలీస్ స్టేషన్‌మీద జాతీయ జెండా ఎగరేశాం. దాంతో పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి గుంటూరు సబ్ జైలులో నిర్బంధించారు. మాకు సంఘీభావంగా స్థానికులు పెద్ద సంఖ్యలో పరామర్శకు వస్తుండడంతో... మమ్మల్ని బాపట్ల, మంగళగిరి... అలా రకరకాల ప్రదేశాలు తిప్పారు. మేము నాలుగు నెలలకు పైగా జైలు జీవితం గడిపాం. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారి మనుమలు నాకు మంచి స్నేహితులు. వారి ఇంటికి తరచుగా వెళ్లేవాణ్ణి. మరోవైపు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు లాంటి నాయకులను కలిసేవాణ్ణి.



ఆర్మీలో తిరుగుబాటు...

మా బాబాయి ఏటుకూరి జోగిరాజు సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నేనూ జాతీయోద్యమంలోకి వెళ్లాను. విజయవాడ నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ 'స్వతంత్ర భారత్' పత్రిక ప్రచురించేది. ఆ పత్రికను గుంటూరులోని జాతీయోద్యమ నాయకులకు పంచే బాధ్యత నాది. అలా రహస్యంగా చాలాకాలం ఆ పత్రికల్ని బట్వాడా చేశాను. కొన్నాళ్లకు 'బ్రిటిష్ - ఇండియా ఆర్మీ'లో చేరాను. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రాయల్ ఇండియన్ నేవీ సైనికులు తిరుగుబాటు ప్రారంభించారు. వారికి మద్దతుగా నేనూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నాను. మమ్మల్ని అరెస్టు చేసి, లాహోర్ జైల్‌లో కొన్నాళ్లు నిర్బంధించారు. దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత మమ్మల్ని విడుదల చేశారు. ఆ వెంటనే ఆంధ్రా రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో చేరాను. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు నావంతుగా సహకారం అందించాను. ప్రస్తుతం స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. రోజూ దినపత్రికలే నా కాలక్షేపం."

అమ్మతో కలసి జైలుకెళ్లాను

- రావూరి మనోరమ, స్వాతంత్ర్య సమరయోధురాలు, 98 ఏళ్లు

"సొంత గొడవే కానీ స్వాతంత్ర్యోద్యమ విలువలు ఈనాడు పట్టినదెవరికి? ఆనాడు అంతా ఒక్కటై దేశంకోసం పోరాడాం. ఈనాడు ఎవరికి వారు గొప్పగా బతకాలని ప్రతిఒక్కరూ ఆరాటపడుతున్నారు. వ్యక్తిగత స్వార్థం పెరిగింది. మనం ఇవాళ అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు తమకు పుట్టుకతోనే వచ్చినవేనన్నది ఈ తరం అభిప్రాయం. అవి ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించాయన్న కనీస స్పృహ, ఆలోచన నేటి యువతీ, యువకుల్లో లేకపోవడం బాధాకరం. ఉద్యోగరీత్యా ఎన్నో మంచి అవకాశాలను సునాయాసంగా వదిలి జాతీయోద్యమానికి అంకితమయ్యారు మా నాన్న గోపరాజు రామచంద్రరావు (గోరా). సమాంతరంగా ఆంధ్ర దేశంలో కుల నిర్మూలనోద్యమానికి నాయకత్వం వహించారు. నాస్తికోద్యమంలో ఆయనకు శిష్యుడైన రావూరి అర్జునరావుతో నాకు వివాహం జరిపించి గొప్ప ఆదర్శవాదిగా నిలిచారు. ఇప్పుడు ఆ నిబద్ధత, చిత్తశుద్ధి, నిజాయితీ సమాజంలో పెద్దగా కనిపించడం లేదు.

క్విట్ ఇండియా పోరాటం...

ఒక్క స్వాతంత్ర్య పోరాటమే కాదు, సామాజిక మార్పు కోసం మా నాన్న తలపెట్టిన ప్రతి సంఘ సంస్కరణ ఉద్యమంలో అమ్మ సరస్వతీ గోరాతో పాటు మేమంతా పాల్గొన్నాం. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో విజయవాడలోని ఒకచోట అమ్మ, మా మేనత్త సామ్రాజ్యంతో పాటు నేను, మరి కొంతమంది మహిళలం సమావేశమయ్యాం. అప్పుడు నా వయసు 14 ఏళ్లు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిస్తూ ర్యాలీకి అలా కదిలామో లేదో... మమ్మల్ని పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ సబ్ జైలులో కొన్ని రోజులు నిర్బంధించిన తర్వాత... మమ్మల్ని రాయవెల్లూరు జైలుకు తరలించారు. కారాగారం అనే మాటే గానీ... ఆట, పాటలతో చాలా సందడిగా ఉండేది. ఒకరితో ఒకరు ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో మెలిగేవాళ్లు. జైలర్లు కూడా మమ్మల్ని చాలా గౌరవంగా చూసేవారు. ఆ ఆరునెలల జైలు జీవితం మరచిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది.

మహాత్ముడు నిర్ణయించిన ముహూర్తం...

అర్జునరావుతో నాకు వివాహం నిశ్చయించిన తర్వాత ఆ విషయాన్ని గాంధీగారికి మా నాన్న చెప్పారు. బులుసు సాంబమూర్తి గారి ద్వారా నా ఇష్టాయిష్టాలను తెలుసుకున్న తర్వాత... సేవాగ్రామ్‌లో తన చేతుల మీదుగా మా పెళ్లి జరిపిస్తానని మహాత్మా గాంధీ మాట ఇచ్చారు. అయితే... రెండేళ్లు ఆగమన్నారు. నాకు తూర్పుగోదావరి జిల్లాలోని కస్తూర్బా ఆశ్రమంలో జీవన నైపుణ్యాల శిక్షణ ఇప్పించాల్సిందిగా ఆదేశించారు. అర్జున్‌రావును తన వెంట వార్ధాకు తీసుకువెళ్లారు. ఏడాది తర్వాత ఒక రోజు... 1948, మార్చి 13న మా వివాహానికి మహాత్మాగాంధీ ముహూర్తం ప్రకటించారు. అంతా సవ్యంగా సాగుతోందని అనుకుంటున్న సమయంలో... ఆ ఏడాది జనవరి 30న గాంధీ హత్యకు గురయ్యారు. బాపూజీ లేకపోయినా, ఆయన నిర్ణయించిన ముహూర్తానికి సేవాగ్రామ్‌లోని కస్తూర్బా కుటీరం దగ్గర ఆనాటి దేశ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ లాంటి మహనీయుల సమక్షంలో... అర్జునరావు, నేను నూలుదండలు మార్చుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాం. అతిథులకు వేపిన వేరుశెనగపప్పు, బెల్లం పంచారు.

లోక్‌నాయక్ పరామర్శ...

వివాహానంతరం కృష్ణాజిల్లా వానపాములలో కొన్నాళ్లు ఉన్నాం. ఆ సమయంలో నా యోగక్షేమాలు తెలుసుకోవడంకోసం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణగారు ఆ ఊరు వచ్చారు. గ్రామంలోని దళితవాడలో మేము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చూసి మెచ్చుకొన్నారు. తర్వాత 1960 నుంచి నలభై ఏళ్లకు పైగా గుడివాడలో 'అంబేద్కర్ హరిజన బాలికా వసతి గృహం' నడిపాం. వారందరికీ నేనే స్వయంగా వండి వడ్డిస్తే, అమ్మాయిల చదువు బాధ్యతను అర్జునరావు చూసుకున్నారు. అలా ఎంతో మంది నిరుపేద అమ్మాయిలకు తల్లిదండ్రులుగా మారి, చేతనైన సాయం అందించడానికి ప్రయత్నించాం. ఒంట్లో ఓపికున్నంత కాలం పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని, నాస్తికవాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశాం. ఇప్పుడు మా పిల్లలు మిలావ్, చునావ్, సాదిక్, పవర్, అమ్మాయి సూయజ్ కలసి 'మార్పు' ట్రస్ట్ ద్వారా కొన్నిసామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు

- గుత్తా జవహరి బాయి, 102 ఏళ్లు

"పెద్ద వయసు వల్ల కాలు బయట పెట్టలేకపోయినా, బయట ఏం జరుగుతోందో నాకు తెలుసు. టెలివిజన్‌లో ముఖ్యమైన వార్తలు ప్రతిరోజూ తప్పనిసరిగా చూస్తాను. నేటి రాజకీయాలు బాగోలేవు. అంతా స్వార్థం, అవినీతి, నిలకడలేనితనం. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు అయినా... ఈ దేశంలో ఇంకా కూడు, గూడులేనివారు ఎంతోమంది ఉన్నారంటే, సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదనే కదా అర్థం! ఏమయ్యాయి ఆనాటి స్వాతంత్ర్యోద్యమ ఆశలు, ఆకాంక్షలు? జాతీయోద్యమంలో మా కుటుంబం మొత్తం పాల్గొని జైలుకు వెళ్లింది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కారణంగా నా భర్త గుత్తా సుబ్రహ్మణ్యం సోదరులు రామానుజయ్య, రాఘవయ్య, చలమయ్య, మా ఆడపడుచు రాజారత్నం, నా పెద్ద తోటి కోడలు సుందరమ్మ... వీరంతా జైలు శిక్ష అనుభవించారు. సుందరమ్మ అయితే విష జ్వరంతో బాధపడుతూ రాయవెల్లూరు జైలులోనే మరణించింది. 'బ్రిటిష్ ప్రభుత్వం నశించాలి', 'స్వాతంత్ర్యం కావాలి' అని రోడ్డుమీద నినాదాలు చేసినందుకు నన్నూ అరెస్టు చేసి, కొద్దిరోజులు జైల్లో ఉంచారు.

నేతాజీకి మా నాన్న స్నేహితుడు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు మా నాన్న గుంటూరు సుబ్బారావు మంచి స్నేహితుడు. కోల్‌కతా ఒరియంటల్ కాలేజీలో వారిద్దరికీ పరిచయం. వారిమధ్య చాలాకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిచాయి. నేతాజీ స్ఫూర్తితో మా నాన్న కూడా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. నాన్నకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సత్సంబంధాలున్నాయని తెలిసి పోలీసులు చాలారోజులు ఆయనను వెంటాడారు. అటు నా పుట్టింటివారు, ఇటు మెట్టినింటి వారు స్వాతంత్ర్యోద్యమంతో పాటు సంఘ సంస్కరణోద్యమంలోనూ భాగమయ్యారు. ఇప్పుడు ఆ విలువలను కొనసాగించడానికి యువత ముందుకు రావాలి. మహనీయుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి."

● సాంత్వన్, ఫొటోలు: హరిప్రేమ్

వరద పోటెత్తి..

● ఉమ్మడి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షం ● ఉప్పొంగుతున్న మూసీ పరివాహకం ● పలుచోట్ల నిలిచిన రాకపోకలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం వర్షం కురిసిన వర్షానికి పలుచోట్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుతున్నాయి. కొన్ని చోట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.



అడవిదేవులపల్లిలో లోలెవల్ వంతెనపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండడంతో కాలినడకన దాటుతున్న ప్రయాణికులు

బీబీనగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో మూసీలో వరద ప్రవాహం కొనసాగుతోంది. వర్షాలకు మూసీలో వరద ఉధృతి కొనసాగుతోంది. హైదరాబాద్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి జలాశ యాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల నుంచి దిగువనున్న మూసీకి నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం కురిసిన వర్షాలకు బుధవారం ఉదయం బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మార్గంలో రుద్రవెల్లి- జూలూరు మధ్యలో లెవల్ బ్రిడ్జిపై నుంచి రెండు అడుగుల ఎత్తు మేర మూసీ వరద నీరు ప్రవహి స్తుంది. దీంతో అధికారులు ఆ మార్గంలో రాకపోకలు కొనసాగించకుండా ఇరువైపుల బారికేడ్లు ఏర్పాటు చేసి సిబ్బందిని కాపలా ఉంచారు.



పాలకవీడు మండలం బాపనకయ్య వాగు ఉధృతి

గుండెబోయినగూడేనికి నిలిచిన రాకపోకలు

పాలకవీడు: సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుండెబోయినగూడెం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండి వరద నీరు గ్రామంలోని చేరింది. బాపనకయ్య వాగు లోలెవ్ బ్రిడ్జి మీదుగా వరద నీరు ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి మూడు లక్షల క్యుసెక్కుల నీటిని దిగువకు వదులుతుండడంతో పులిచింతల ముంపు గ్రామమైన గుండెబోయినగూడెంలోకి నీరు చేరింది.

ఎర్రవాగు బ్రిడ్జిపై భారీ వరద

చింతలపాలెం: భారీ వర్షాలకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరద నీరు బ్రిడ్జిలు, రోడ్లపై నుంచి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షంతో చింతలపాలెం మండలంలోని జగ్గయ్యపేట నుంచి దొండపాడు వెళ్లే రోడ్డుపై ఎర్రవాగు వద్ద నిర్మించిన బ్రిడ్జిపై భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మండలంలోని దొండపాడు గ్రామంలో దొండపాడు, జగ్గయ్యపేట రోడ్డు బ్రిడ్జి, బైపాస్ రోడ్డు బ్రిడ్జిపై ఎర్రవాగు నీటి ప్రవాహన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఎర్రవాగు వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమతం చేయాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దన్నారు. రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టేందుకు జడ్పీహెచ్ఎస్‌లో క్యాంపు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. నీరుపొంగి ప్రవహించి రోడ్డు మీదకి రాకుండా బ్రిడ్జివద్ద నీరు ఆగకుండా బయటకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 12గేట్ల ద్వారా పులిచింతల నీటిని విడుదల చేస్తున్నారు.

సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేత

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాల్వ, వరద కాల్వలకు నీటి విడుదలను బుధవారం సాయంత్రం నిలిపివేశారు. సాగర్ ఎడమ కాల్వకు వానాకాలం పంటల సాగు నీటి అవసరాల కోరకు గత నెల 26వ తేది నుంచి నీటి విడుదల ప్రారంభించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయకట్టులో రైతులకు నీటి అవసరం లేనందున ఎడమ కాల్వ, వరద కాల్వకు నీటి విడుదలను నిలిపివేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అలాగే కుడి కాలువకు నీటి విడుదలను తగ్గించారు.

రెండు రోజులుగా వీడని వర్షం

కేతేపల్లి: వర్షం ధాటికి నల్లగొండ జిల్లా కేతేపల్లిలోని జాతీయ రహదారికి ఇరువైపులా గల సర్వీసు రోడ్లపై నీరు నిలిచింది. మండలంలోని ఇనుపాముల గ్రామంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించిన అండర్ పాసింగ్ వంతెన కింద పెద్ద ఎత్తున వర్షం నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఈ అండర్‌పాస్ వంతెన కింద నుంచి నకిరేకల్ పట్టణానికి వెళ్లే కేతేపల్లి, కొర్లపహాడ్, ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, సూర్యాపేట, నకిరేకల్ పట్టణాల మధ్య నడిచే ప్యాసింజర్ ఆటోలు హైవే మీదుగా ప్రయాణించి నకిరేకల్ శివారులోని తిప్పర్తి రోడ్డు మీదుగా వెళ్లారు.

సాగర్‌కు మరింత పెరిగిన వరద

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26గేట్ల ద్వారా నీటి విడుదల



మూసీ ప్రాజెక్టు 7క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న వరద నీరు

నాగార్జునసాగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌కు ఎగువ నుంచి వరద రాక మరింతగా పెరిగింది. దీంతో సాగర్ 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం నుంచి 18గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు బుధవారం తెల్లవారుజాము నుంచి ఎగువ నుంచి వరద రాక పెరగడంతో రెండు గేట్లను పెంచి 20 గేట్లు, ఉదయం 9 గంటలకు 4గేట్లను ఎత్తి మొత్తం 24గేట్లు, 10గంటలకు మరో రెండు గేట్లనుఎత్తి మొత్తం 26 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 588.90 అడుగులకు చేరుకుంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590అడుగులు(312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం 588.90 అడుగులుగా (308.7614 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 4,050క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 2,557 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,339 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800క్యూసెక్కుల నీటిని, 26 క్రస్ట్ గేట్లల్లో 4 క్రస్ట్ గేట్లను 10అడుగుల మేరకు, 22క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేరా ఎత్తి 2,34,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 2,71,596 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 2,30,540 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది. వరద కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు.

మూసీ ఏడు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి: హైదరాబాద్‌తో పాటు మూసీ ఎగువ పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మూసీ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టుకు 6,477క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా ప్రాజెక్టు 7గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 14వేల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 645అడుగులు(4.46టీఎంసీలు) కాగా ప్రస్తుత నీటిమట్టం 642.90అడుగులు(3.91టీఎంసీలు)గా ఉంది. కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టుకు 71.30క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఆయకట్టు రైతుల ఆనందం

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి అలుగుపోస్తోంది. కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి మూసి నది ఫీడర్ ఛానల్ ద్వారా శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులకు గాను 21అడుగులు నీటిమట్టం చేరి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిగా నిండి అలుగు పోస్తుండటంతో ఆయకట్టు రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



దామరచర్ల శివారు కల్వర్టుపై నుంచి ప్రవహిస్తున్న నీరు



మత్తడి దూకుతున్న తుమ్మలపెన్‌పహాడ్ పెద్ద చెరువు



వర్షానికి పారుతున్న దేవరకొండ మండలంలోని తాటికోల్ వాగు



వరద నీటితో నిండిన అంబభవాని పంపు హౌస్

పొంగిపొర్లుతున్న మూసీ నది

వలిగొండ: యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మూసీనది పొంగిపొర్లుతోంది. సంగెం పరిధిలోని భీమలింగం వద్ద ఉన్న కల్వర్టుపై నుంచి అధికారులు జేసీపీతో గుర్రెపు డెక్కను తొలగించారు. దీంతో వరద నీరు కల్వర్టు కింది నుంచి ప్రవహించడంతో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాకపోకలకు అనుమతించారు. ధర్మారెడ్డిపల్లి, గ్రామాల మధ్య మూసీ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలను నిలిపివేశారు.



వలిగొండలో ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

ప్రాజెక్టులకు జలకళ

దేవరకొండ: దేవరకొండ డివిజన్‌లో ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంది. పెండ్లిపాకల, డిండి ప్రాజెక్టులు, గొట్టిముక్కుల రిజర్వాయిర్‌లోకి నీరు వచ్చి చేరింది. గొట్టిముక్కుల రిజర్వాయిర్ రెండు గేట్లు ఎత్తినీటి విడుదల చేసి మూసివేశారు. వరదనీరు కొండభీమనపల్లి ప్రాజెక్టులోకి చేరుకుంటుంది. శ్రీశైలం నుంచి నీటి విడుదల చేస్తుండడంతో కృష్ణా పరివాహక ప్రాంతమైన నేరడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీకి వరద నీరు పెరిగింది. పెద్దమునిగల్లో 181.55కోట్లతో నిర్మిస్తున్న అంబభవాని ఎత్తిపోతల పథకం పంపుహౌస్ వరదనీటితో నిండంతో పనులు నిలిచిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఎగువ భాగన వర్షాలు కురవడంతో దేవర కొండ మండలం తాటికోల్, మైనంపల్లి, వాగులు పారుతున్నాయి.

పొంచిఉన్న ప్రమాదం..

శాలిగౌరారం: వర్షాలకు శాలిగౌరారం ప్రాజెక్టు కట్టకు రెండు చోట్ల గుంతలు పడ్డాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీరు చేరడంతో కట్ట తెగే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కట్టకు ఆరు నెలల క్రితం కొద్దిగా వర్షాలు పడినప్పుడు పట్టించుకో కపోవడంతో భారీ వర్షాలకు కట్టపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయని రైతులు చెబుతున్నారు.



ప్రాజెక్టు కట్టపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలు

కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గట్టుప్పల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బుధవారం ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో నిర్వహించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శుక్లాల ఆ పరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకురానున్నట్లు వారు తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కట్టంగూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని చెర్వుఅన్నారం హైస్కూల్ హెచ్ఎం కందాల రమ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీలను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడా బహుమతుల దాత పగిళ్ల బిక్షంను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పద్మరాములు, టీచర్లు శ్రీనివాస్, నరహరి, నగేష్, సంపత్ పాల్గొన్నారు.

వెదిరే ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మునుగోడు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు కొనియాడారు. మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)కు రూ. 30వేల విలువైన కార్పెట్లను అందజేసినట్లు ఫౌండేషన్ వైస్‌చైర్మన్ వెదిరే విజయేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం తమవంతు సహాయంగా కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ నేలపట్ల నరేష్, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌భాస్కర్, ఎంపీపీఎస్ హెచ్ఎం సుంకరి బిక్షంగౌడ్, ఉపాధ్యాయులు, నాంపల్లి కృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ

మర్రిగూడ: మండలంలోని గోరెంక గ్రామంలోని పాఠశాలకు పూర్వ విద్యార్థి గోరెంక యాదయ్య మైక్ సెట్ కోసం రూ. 20 వేల చెక్కును అందజేశారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో చెక్కును ఎంఈవో విద్యాధికారి శ్రీనివాస్, ఆ పాఠశాల హెచ్ఎం అంజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోరెంక యాదయ్య ఈ పాఠశాలకు మైక్‌సెట్ విద్యార్థులకు బూట్లు అందజేసినట్లు తెలిపారు.

ఒరిగిపోతున్నాయ్..

- కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం
- ఆందోళనలు ప్రజలు
- పట్టించుకోని అధికారులు

కేతేపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ చోట్ల విద్యుత్ స్తంభాలు ఓ వైపునకు ఒరిగి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎక్కడో మారుమూలన ఉంటే ఎవరికీ కనిపించకపోవచ్చు.. ఎవరూ పట్టించుకోకపోవచ్చు... కానీ అధికారులు నిత్యం వచ్చి పోయే 65వ నెంబరు జాతీయ రహదారి వెంట మండలంలోని ఇనుపాముల గ్రామ కుంట కట్టపైన, మండల కేంద్రం కేతేపల్లిలో సర్వీసు రోడ్డు వెంట, ప్రాథమిక సహకార సంఘం వద్ద గల టౌన్ ఫీడర్ హెచ్‌టీ వద్ద ఉన్న విద్యుత్ లైన్‌లో ఇప్పుడే పడిపోతా యా అన్నట్లు ఉన్న ఈ స్తంభాలు విద్యుత్ అధికారులు, సిబ్బంది పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొన్ని చోట్ల వైర్ల సహాయంతోనే స్తంభాలు ఆ గా యా అన్న విధంగా మారాయి. ట్రాన్స్ కో అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు ప్రయాణించే ప్రాంతాల్లో పడిపోతున్నాయా.. అన్నట్లుగా విద్యుత్ స్తంభాలు ఉన్నా పట్టించుకున్ననాథుడే లేడు. ఇక మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉందో అవగతమవుతుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు భూమి నానిపోవడంతో ఈ స్తంభాలు ఎప్పుడు కూలిపోయి ఎవరికి ఏ ప్ర మాదం వాటిల్లుతుందోనన్న ఆందోళన నెలకొంది. మరోవైపు ఈ విద్యుత్ స్తంభాలు కూలితే స్థానికంగా విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇబ్బంది కలుగనుంది. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో కూలేందుకు సిద్ధంగా ఉన్న స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


కేతేపల్లిలో కూలేందుకు సిద్ధంగా ఉన్న టౌన్ ఫీడర్ హెచ్‌టీ లైన్ విద్యుత్ స్తంభం

పట్టించుకోండి


ఇనుపాముల కుంట కట్టపై కూలే దశలో ఉన్న విద్యుత్ స్తంభం

కూలే స్తంభాలను త్వరలో తొలగిస్తాం



మండలంలోని వివిధ గ్రామాల్లో దెబ్బతిని, ఓ వైపునకు ఒరిగి కూలే స్థితిలే ఉన్న వి ద్యుత్ స్తంభాలను ఇప్పటికే గుర్తించాం. శాఖాపరంగా మెటీరియల్ సమస్య ఉంది. మెటీరియల్ అందుబాటులోకి రాగానే వీటిని కాంట్రాక్టుకు ఇచ్చి త్వరలోనే వీటి స్థానంలో కొత్త స్తంభాలు పాతిస్తాం.

- శ్రీకాంత్, ఇన్‌చార్జి ఏఈ, ట్రాన్స్‌కో

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం పిలుపునిచ్చారు. పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద బుధవారం కేంద్రప్రభుత్వం, ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు సమూలంగా మార్చి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం విచారకరమని అన్నారు. నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే, వాటిని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు వీరస్వామి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేఎస్ రెడ్డి, వెంకన్న, వెంకటేశం, యాదయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ: కేంద్రప్రభుత్వం రైతు, వ్యవసాయ కార్మికులపై అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై రైతు వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు బుర్ర శేఖర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల చట్టాలని కాలరాస్తుందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘం నాయకులు జక్కలి అంజయ్య, ఎరుకలి నిరంజన్, బిక్షంరెడ్డి, యాదయ్య, నరసింహ, వెంకటయ్య పాల్గొన్నారు

జీఎఫ్‌సీ పోస్టులు భర్తీ చేసేలా కృషి చేయాలి

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జీఎఫ్‌సీ పోస్టులను భర్తీ చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఎంఏ రూరల్ డెవలప్‌మెంట్ నిరుద్యోగులు కోరారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో నెంబరు 483 ప్రకారం ఇంటర్మీడియట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జీఎఫ్‌సీ సబ్జెక్టు బోధించడానికి ఎంఏ రూరల్ డెవలప్‌మెంట్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వం జీఎఫ్‌సీ పోస్టులను భర్తీ చేయడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మంది నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చించెట్టి రంజిత్‌కుమార్, కొండ కృష్ణ, క్యాసాని రాంబాబు, క్యాసాని అరుణ, హస్రత్ బేగం, రవి ప్రకాష్, మహ్మద్ రఫీ, శ్రీను, రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి

శాలిగౌరారం, మునుగోడు, కట్టంగూరు, మర్రిగూడ, కనగల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నూతన స్వయం సహాయక సంఘాలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని డీఆర్‌డీవో ప్రాజెక్టు మేనేజర్ మోహన్‌రెడ్డి అ న్నారు. శాలిగౌరారంలో బుధవారం నిర్వహించిన నూతన స్వయం స హాయక సంఘాల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలందరికీ ప్రోత్సాహక పథకాలతో ఆ ర్థిక తోడ్పాటు కల్పించి జీవన స్థితిగతులను మెరుగు పరచాలన్నదే ము ఖ్య ఉద్దేశ్యమన్నారు. అర్హులైన మహిళ, వృద్ధ మహిళలు, దివ్యాంగులు, కిశోర బాలికలను సంఘాల్లో సభ్యులుగా చేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంఘాల సంఖ్యను పెంచేందుకు మహిళా సంఘా ల నాయకులు, వీవోఏలు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి మహిళలకు పొదుపుపై అవగాహన కల్పించి నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

శాలిగౌరారంలో నిర్వహించిన సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు వంగూరి కవితవెంకన్న, కార్యదర్శి సునీత, ఏపీఎం పోలేపల్లి శంకర్, సీసీలు నోముల చంద్రయ్య, తాటిపాముల సైదులు, గ్రామ సంఘాల పదాధికారులు, వీవోఏలు, అకౌంటెంట్ రమాదేవి, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేష్, గ్రామ సంఘాల ఆఫీస్ బేరర్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

● మునుగోడులో మండల పరిధిలోని గ్రామ సంఘాల అధ్యక్షులు, ఓబీలతో పాటు వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం ద ర్భంగా ఐకేపీ ఏపీఎం భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతీ మహిళను స్వయం సహాయక మహిళా సంఘాల్లో చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రాధ, సీసీలు శ్రీను, పాలకూరి అంజయ్యగౌడ్, శంకర్, మల్లీశ్వరి పాల్గొన్నారు.

● కట్టంగూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల బలోపేతానికి మహిళలు కృషి చేయాలని అన్నారు. సమావేశం లో వెలుగు



శాలిగౌరారం: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా మేనేజర్ మోహన్‌రెడ్డి

ఏపీవో డి.రాములు, ఏపీఎం కడెం రాంమోహన్, పీహెచ్‌సీ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

● మర్రిగూడలో మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొదుపు సంఘాలను బలోపేతం చేసి జీవ న సాధికారత పెంపొందించాలని అన్నారు. ఈ నెల చివరి వారంలో సంఘాల ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీలు భారతమ్మ, శ్రీశైలం మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు ప ద్మ, మాధవి, అనూష, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

● కనగల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉద్దేశంతో అన్ని వయస్సుల మహిళలకు సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. నూతన సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక సాధికారతను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ ఓబీలు, అధ్యక్షురాలు రాజేశ్వరి, కోశాధికారి సుచిత్ర, మైసేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో భోజనం ఎలా?

(5వ పేజీ తరువాయి)

చిరు వ్యాపారులకు లేకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరుకుల సరఫరా విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వారు ఆందోళన బాటపట్టారు. వీరితో పాటు వంట ఏజెన్సీ నిర్వాహకులు సైతం సమ్మెలో పాల్గొంటున్నాయి. దీంతో జిల్లాలోని ఆయా గురుకుల పాఠశాలలకు నిత్యావసర సామగ్రి, కూరగాయలు, పండ్లు, మాంసం సరఫరా నిలిచింది. వంట చేసేవారు కూడా సమ్మెకు వెళ్లడంతో అధికారులు ప్రత్యామ్నాయంపై దృష్టి సారించారు. జిల్లా, మండల స్థాయిలో కూరగాయలు ఇతర సరుకులు సరఫరా చేయడం అంతా సులువు కాదనేది కాంట్రాక్టర్ల వాదన. మెనూ ప్రకారం మొదటి, మూడో ఆదివారం మధ్యాహ్న భోజనంలో మాంసం పెట్టాలి. అంటే ఆరోజు ఉదయమే మాంసాన్ని సరఫరా చేయాలి.

మండల యూనిట్‌గా మాంసం టెండర్ ఒక్కరికే అప్పగిస్తే ఆ మండలంలో ఉండే పలు పాఠశాలలకు క్వింటాళ్ల కొద్దీ మాంసం ఒకే వ్యక్తి సరఫరా చేయడం సాధ్యం కాదని చిన్న కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. దీంతో పాటు జిల్లా యూనిట్‌గా పాఠశాలలకు కిరాణ సామగ్రి కాంట్రాక్ట్ దక్కించుకునే వ్యక్తి అన్ని సరుకులను సజావుగా అందించే పరిస్థితి కూడా ఉండదు. స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్లయితేనే అవసరమైన సామగ్రిని సకాలంలో చేరవేస్తారని, ఏదైనా వస్తువు అవసరం పడినా, తగ్గినా అప్పటికప్పుడే సర్దుబాటు చేసే వీలుంటుందని చిన్న కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. ఒకే కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగిస్తే సరుకుల రవాణా కష్టమవుతుందనే వాదన వినిపిస్తోంది.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు. మండలంలోని అడ్లూర్ గ్రామంలో బుధవారం శాలిగౌరారం లయన్స్ క్లబ్, సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్థులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని సూర్యాపేట కంటి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షుడు గుజిలాల్ శేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, డీసీ సభ్యుడు డెంకల సత్యనారాయణ, సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, క్యాంప్ ఇన్‌చార్జి వీరేంద్రాచారి, పంచాయతీ కార్యదర్శి చింత నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ

నార్కట్‌పల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మత్తు జోలికి వెళ్లమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మండలంలోని అమ్మనబోలు జడ్పీ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం వీపీవో బండారు మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్ట్, టై, షూస్ పంపిణీ


విద్యార్థులకు బెల్ట్, టై, షూస్ పంపిణీ చేస్తున్న ఉపేందర్‌గౌడ్

శాలిగౌరారం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భూపతి ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూపతి ఉపేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని వల్లాల గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న 136మంది విద్యార్థులకు రూ.లక్ష విలువైన బెల్ట్, టై, షూస్‌ను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటారని, వారిని విద్యలో ప్రోత్సహించేందుకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సట్టు సైదులు, రాగి దావీద్, బొడ్డు పరమేష్, జి.నాగరాజు, మాదగోని యాదగిరి, బొడ్డు మల్లేష్, అఖిల్, జోలం నరేందర్, కట్టగూరి వెంకన్న, అక్బర్, బీఆర్ఎస్వీ నాయకుడు వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● కనగల్: మండలంలోని తేలకంటిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బోగారి రాంబాబు విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రజిత, ఉపాధ్యాయుడు పాష, పంచాయతీ సెక్రటరీ క్రాంతి, ఏఎన్ఎం శ్రీమ హైమావతి, మహిళ సంఘం అధ్యక్షురాలు రాధిక, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్, బైరు నాగయ్య, నరసింహ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి


- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కాళం నారాయణరెడ్డి



మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నల్లగొండ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, సెప్టెంబరు 1వ తేదీన తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కాళం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, టీఎస్సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మహాధర్నా పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 57, 58 జీవో నెంబర్లను అనుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాతపింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సెప్టెంబరు 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాకు జిల్లా నుంచి వందలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు సత్తయ్య, మాసపత్రిక సబ్ఎడిటర్ వెంకట్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు బిక్షంగౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, శంకర్, పాషా, సురేందర్‌రెడ్డి, నాగయ్య, ఫరీద్, కృష్ణారెడ్డి, తిరుమల్ రెడ్డి, రవి, అలీ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కూలీ రేట్లు పెంచాలి


వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండరూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గడువు ముగిసిన తర్వాత నూతన రేట్ల పెంపునకు సహకరించి, హమాలీ కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ ప ట్టణ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రేట్ల పెంపునకు సహకరించని నల్లగొండ పట్టణ సిమెంట్ డీలర్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అగ్రిమెంట్ గడువు ముగిసి 75 రోజులు కావస్తున్న నూతన రేట్లు పెంచకుండా సిమెంట్ డీలర్లు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ నాలుగు సార్లు జాయింట్ మీటింగ్ నిర్వహించి పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని విజ్ఞప్తి చేసినా స్పందించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కార్మికశాఖ అధికారులను కోరారు. నూతన రేట్లు పెంచి యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు అవురేమ మారయ్య, కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి పాల్గొన్నారు.

మొక్కలతోనే ప్రాణుల మనుగడ : సామేలు

శాలిగౌరారం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మొక్కలతోనే ప్రాణుల మనుగడ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. వన మహోత్సవం సందర్భంగా మండలంలోని మాదారం గ్రామంలో బు ధవారం నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డితో కలిసి ఆయన రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ మొక్క లు, వృక్షాలు అధికంగా ఉంటేనే పర్యావరణం సమతుల్యంగా ఉంటూ ప్రాణుల మనుగడకు దోహదపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్ర తిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం వరద నీటిలో తెగిపోయిన ఊట్కూరు - బండమీదిగూడెం రోడ్డును ఎమ్మెల్యే సామేలు పరిశీలించారు. ఈ రోడ్డు తెగిపోయినందున బండమీదిగూడెం గ్రామస్థులు ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో మాట్లాడి బీటీ రోడ్డు వేయించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఏపీవో గంగమ్మ, ఏపీఎం పోలేపల్లి శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, సింగిల్ విండో చైర్మన్ తాల్లూరి మురళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు సుధాకర్, వెంకటయ్య, వెంకన్న యాదవ్, జనార్దన్, రవికుమార్, శ్రీనివాస్, సైదులు, గోపినాథ్, పరశురాములు, దేవేందర్, అంజయ్య, కిషోర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మాదారంలో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే సామేలు, ఆర్డీవో అశోక్‌రెడ్డి

నరేంద్రమోదీ భారతదేశానికి శ్రీరామరక్ష

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు




తిరంగా యాత్రలో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు

రామగిరి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): సమాజాన్ని సంఘటితం చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ భారతదేశానికి శ్రీరామ రక్ష అని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు బుధవారం నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రకాశంబజార్ మైసయ్య విగ్రహం నుంచి క్లాక్ టవర్‌సెంటర్ వరకు తిరంగాయాత్రను నిర్వహించారు. అనంతరం పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ కొందరు నాయకులు తమ స్వార్థం కోసం జై జవాన్ జై కిసాన్ అంటూ పనిచేస్తున్నారని విమర్శించారు. భారతీయులందరూ జాతీయ జెండాను పట్టుకొని ముద్దాడి ఐక్యతను చాటి చె ప్పాలన్నారు. తెలంగాణలో రాబోయేది డబల్ ఇంజన్ సర్కారే నని అన్నారు. అదే విధంగా బీజేపీలో చేరడం ఎంతో సంతోషం గా ఉందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి పేదవారికి అభివృ ద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతుగా కృషి చే స్తానన్నారు. తెలంగాణలో గుండెల నిండా కాషాయం నింపడమే నా కర్తవ్యమని పేర్కొన్నారు. తెలంగాణలో ఏర్పడబోయే డబుల్ ఇంజన్ సర్కార్ నల్లగొండ నుంచి మొదలవుతుందని పేర్కొన్నారు. దేశంలో నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రామా కుటుంబానికి కాలం చెల్లిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. పహల్గాంపై దాడి చేసిన పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్ పేరిట మోదీ ప్రభుత్వం గట్టి సమాధానం చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, పిల్లి రామరాజు యాదవ్, పట్టణ అధ్యక్షుడు గడ్డం మహేష్, సీనియర్ నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఒక వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలానికి చెందిన రమేష్ (39) భార్య ఇద్దరు పిల్లలతో జీవనోపాధి కోసం నార్కట్‌పల్లికి వలస వచ్చాడు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా పానీపూరి బండి నిర్వహిస్తున్నాడు. భార్య కొంచెం దూరంలోనే దసరా గుడి వద్ద జొన్న రొట్టెలు చేస్తూ జీవనం గడుపుతున్నారు. వర్షం కారణంగా బుధవారం పానీపూరి బండిని త్వరగా మూసివేశాడు. మళ్లీ ఏదో అవసరం కొద్దీ తెరుస్తుండగా వర్షానికి తడిసి బండికి విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. రమేష్ కొద్దిసేపు గిలాగిలా కొట్టుకోవడం చూసిన పక్కనే ఉన్న కొందరు వెంటనే కర్రతో తీగను తప్పించారు. అయితే అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్న రమేష్‌ను సీపీఆర్ చేసి శ్వాస తెప్పించే ప్రయత్నం చేస్తూనే నార్కట్‌పల్లి శివారులోని కామినేని ఆసుపత్రికి తరలించారు. రమేష్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.


బాలసదనం నుంచి బాలికల పరారీ

- ఆరు గంటల వ్యవధిలో గుర్తించిన పోలీసులు

నల్లగొండ క్రైం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బాలసదనం నుంచి మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు బాలికలు పరారయ్యారు. దీంతో బాలసదనం నిర్వాహకుల ఫిర్యాదు మేరకు డీఎస్పీ శివరాంరెడ్డి నేతృత్వంలో టూటౌన్ ఎస్ఐ సైదులు, సిబ్బంది రాజు, బాలకోటి దర్యాప్తు చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా బాలికలు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే బాలికలను గుర్తించి నిర్వాహలకు అప్పగించడంపై పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

బట్టపోతుల నర్సింహ సేవలు మరవలేనివి

గట్టుప్పల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బట్టపోతుల నర్సింహ వెల్మకన్నె గ్రామ అభివృద్ధిలో సేవలు మరువలేనివని మాజీ సర్పంచ్ దెంద బీరప్ప అన్నారు. బుధవారం బట్టపోతుల నర్సింహ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చివరి వరకు కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బట్టపోతుల ప్రదీప్, వివిధ పార్టీ లనాయకులు మహేష్, యాదగిరి, యాదయ్య, లింగస్వామి పాల్గొన్నారు.



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.90 (308.7614)	2,69,445	2,28,141
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.90 (3.91)	13,254	13,254
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	170.8313 (39.5517)	3,45,381	3,63,339

చికెన్ ధరలు	లైవ్ : రూ.117	డ్రెస్ : రూ.170	స్కిన్‌లెస్ : రూ.196

గురుకులాల్లో భోజనం ఎలా?



- నిత్యావసర సరుకుల సరఫరా నిలిపేసిన కాంట్రాక్టర్లు
- వంట ఏజెన్సీ నిర్వాహకులు సైతం సమ్మెలో..
- జీవో 17ను రద్దు చేయాలని డిమాండ్

పలు ప్రభుత్వ సంక్షేమశాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలకు నిత్యావసర సరుకుల సరఫరాను నిలిపివేస్తూ కాంట్రాక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో బుధవారం నుంచి సరుకుల సరఫరా నిలిచింది. కూరగాయలతో పాటు నిత్యావసర సరుకులు, చికెన్ సరఫరాను నిలిపివేస్తూ కాంట్రాక్టర్లు సమ్మె బాట పట్టారు. ప్రధానంగా జీవో 17ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకే ప్రయోజనం చేకూరేలా జీవో 17లో నిబంధనలు రూపొందించారని చిన్న కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

● ఆంధ్రజ్యోతి, నల్లగొండ

సంక్షేమశాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఇతర పదార్థాల సరఫరా కాంట్రాక్ట్ నిబంధనలను ప్రభుత్వం ఇటీవల మార్పు చేసింది. ఈ నిబంధనలు కేవలం పెద్ద కాంట్రాక్టర్లకే ప్రయోజనం చేకూరేలా ఉన్నాయని చిన్న కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిబంధనలను మార్చాలని, లేదంటే ఈ నెల 13వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని చిన్న కాంట్రాక్టర్లు ఇటీవల కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నూతన నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లపై ప్రభావం చూపుతున్నాయని, పాత టెండర్ విధానాన్నే కొనసాగించాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సరుకుల సరఫరా కాంట్రాక్టర్లతోపాటు వంట ఏజెన్సీ నిర్వాహకులు సైతం ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో బుధవారం గురుకులాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అధికారులు వంట చేయించి విద్యార్థులకు వడ్డించినట్టు సమాచారం. కొన్ని గురుకులాల్లో అటెండర్లతో వంటలు చేయించినట్టు సమాచారం. జిల్లా వ్యాప్తంగా 45 గురుకులాలు ఉండగా, అంతటా ఇదే పరిస్థితి ఉంది.



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు కూరగాయలు, పండ్లు, చికెన్, వంట ఏజెన్సీల ఎంపికలో నిబంధనలను మార్చింది. వంటకు ఉపయోగించే సరుకులను జిల్లా యూనిట్‌గా, కూరగాయలు, పండ్లు, చికెన్‌ను మండల యూనిట్‌గా కాంట్రాక్ట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు క్యాటరింగ్ కాంట్రాక్ట్ జిల్లా కొనుగోలు కమిటీ నిర్ణయించిన ధరలకు సరుకుల సరఫరా కోసం టెండర్లను ఆహ్వానించింది.

ప్రభుత్వ నిర్ణయంతో ఆందోళన

ప్రభుత్వం నూతనంగా టెండర్ నిబంధనల్లో మార్పులు చేయడంతో సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ఆందోళన బాటపట్టారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రమే ఉపయోగపడే విధంగా ప్రభుత్వం నిర్ణయం ఉందని, చిన్న కాంట్రాక్టర్లకు ఆ స్థోమత లేదని వాదిస్తున్నారు. టెండర్లు దక్కించుకోవాలంటే రూ.3కోట్లకు పైగా టర్నోవర్ ఉండటంతో పాటు జీఎస్టీ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ఐదేళ్ల వ్యాపార అనుభవం, ఐటీ రిటర్న్ చెల్లించి ఉండాలనే నిబంధన విధించారు. అదే సమయంలో పండ్లు, కూరగాయల సరఫరా కాంట్రాక్ట్‌ను ఒక్కరికే ఇవ్వనున్నారు. దీనిపై చిన్న కాంట్రాక్టర్లు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. జిల్లా, మండల స్థాయిలో సరుకులు సరఫరా చేయాలంటే పెట్టుబడి పెద్ద మొత్తంలో అవసరం. కోట్లల్లో పెట్టుబడి పెట్టే స్థాయి

మిగతా 8వ పేజీలో...

ముసురేసింది

- ● పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు ● పత్తి, వరి పైర్లకు ప్రయోజనం
- ● సాగర్ 26 గేట్ల ఎత్తివేత ● మూసీ ఏడు గేట్ల ద్వారా దిగువకు నీరు

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల ముసురుతో కూడిన వర్షం కురుస్తోంది. బుధవారం సాయంత్రం 5గంటల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. జిల్లా కేంద్రమైన నల్లగొండ పట్టణంలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేని వర్షంతో జనజీవనం స్తంభించింది. ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చాలా చోట్ల లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద చేరింది. అత్యధికంగా దామరచర్ల మండలంలో 7.72సెం.మీ వర్షపాతం నమోదైంది. మిర్యాలగూడలో 6.33సెం.మీ, త్రిపురారంలో 5.68, నకిరేకల్‌లో 4.05, కేతేపల్లిలో 3.43, నల్లగొండ పట్టణంలో 3.13సెం.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా 3సెం.మీ సగటు వర్షం కురిసింది. ఈ నెల 1వ తేదీ నుంచి బుధవారం వరకు 25.08సెం.మీ సాధారణ వర్షపాతానికి 33.94సెం.మీ వర్షపాతం నమోదైంది. ఈ నెలలో ఇప్పటి వరకు 3.53సెం.మీ అధిక వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలతో వరితో పాటు పత్తి పంటలకు ప్రయోజనం చేకూరనుంది. చాలా చోట్ల వరి తెగుళ్ల ఆశిస్తున్న నేపథ్యంలో కురుస్తున్న వర్షాలతో తెగుళ్లబారి నుంచి బయటపడే అవకాశం ఏర్పడింది. అదేవిధంగా పలు ప్రాంతాల్లో వర్షాలతో దుక్కులు దున్ని నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. దీంతో ఆయకట్టుతో పాటు నాన్ ఆయకట్టులో వరి విస్తీర్ణం భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈసారి వర్షాలు ఆలస్యంగా కురుస్తుండటంతో పత్తి చేలపై ప్రభావం చూపుతుందని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలతో పత్తి పంటకు జీవం పోసినా, దిగుబడులపై మాత్రం ప్రభావం చూపించే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో యూరియాతోపాటు ఇతర ఎరువుల అవసరాలు పెరగనున్నాయి. ఆగస్టు మాసంలో 20వేల మెట్రిక్ టన్నులకు పైగా యూరియా అవసరమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. వర్షాల నేపథ్యంలో పత్తి, వరికి రైతులు అధికంగా యూరియా వినియోగించనున్నారు. దీంతో వ్యవసాయశాఖ అప్రమత్తమైంది. రైతుల అవసరం మేరకు యూరియాను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంది.



నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

7

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండక్రైం, నల్లగొండ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. బుధవారం ఎన్జీ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డ్రగ్స్ తీసుకుంటే శరీరంలో డోపమైన్ అనే రసాయనం విడుదలై తాత్కాలిక ఆనందం కలిగినా, నరాల్లోని కణజాలం దెబ్బతింటుందన్నారు. స్నేహితులు, దగ్గరి వ్యక్తుల ద్వారా యువతకు, విద్యార్థులకు డ్రగ్స్ అలవాటవుతోందని, దానికి నో చెప్పడానికి వెనకాడవద్దన్నారు. కార్యక్రమంలో ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాఘవరావు, ఎస్ఐ వై.సైదులు, సుధాకర్, బొజ్జ అనిల్‌కుమార్, ఏ.మల్లేశం, వెంకట్‌రెడ్డి, కోటయ్య, పాల్గొన్నారు. అదేవిధంగా కనగల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ సైదులు కుటుంబ సభ్యులకు 'చేయూత' కింద రూ.2లక్షల చెక్కును అందజేశారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

జడ్పీ సీఈవో శ్రీనివాసరావు



వేములపల్లి పీహెచ్‌సీని తనిఖీచేస్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాసరావు

వేములపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జడ్పీ సీఈవో డి.శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది ప్రతీ రోజు గ్రామాల్లో పర్యటిస్తూ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, భవిత కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో డి.జితేందర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సుచరిత, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీనసుజాత, ఫార్మసిస్ట్ గీతావాణి, నరేష్, నరేందర్, నాగమణి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీకే ఎరువులను విక్రయించాలి

జేడీఏ శ్రవణ్‌కుమార్



రైతు బీమా దరఖాస్తులను తీసుకుంటున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

దామరచర్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసిన మాట్లాడారు. ఎవరైనా నకిలీ ఎరువులను విక్రయించినట్లు గుర్తిస్తే తక్షణమే సమాచారం అందించాలని రైతులకు సూచించారు. అనంతరం రైతు బీమా పథకం దరఖాస్తులను తీసుకొని పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్, ఏఈవోలు పార్వతి, ప్రియాంక, సైదులు, తదితరులు ఉన్నారు.

ఏఎమ్మార్పీ ఐదో యూనిట్‌కు నిధులు ఇవ్వండి

- మంత్రి ఉత్తమ్‌కు శాసనమండలి చైర్మన్ గుత్తా లేఖ



నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఏఎమ్మార్పీ హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకం ఐదో యూనిట్ ఏర్పాటుకు రూ.148.30కోట్ల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి లేఖ రాశారు. బుధవారం ఆ లేఖను విడుదల చేశారు. 2024న నవంబరు 26న ఇంజనీర్ ఇన్ చీఫ్ (జనరల్), ప్రభుత్వ ఎత్తిపోతల పథకాల సలహాదారు, నల్లగొండ చీఫ్ ఇంజనీర్‌తో కలిసి ఏఎమ్మార్పీ లింకొకెనాల్, సిస్టర్న్ రిజర్వాయర్‌ను సందర్శించారని, అక్కడ ఐదో యూనిట్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ డిసెంబరులో నోట్ ఇచ్చారన్నారు. ఐదో యూనిట్ ఏర్పాటుకు రూ.148.30కోట్ల ప్రతిపాదనలకు పరిపాలన అనుమతుల మంజూరు కోరుతూ 2025లో మే నెలలో ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రతిపాదనలు సమర్పించారని లేఖలో పేర్కొన్నారు. ఏఎమ్మార్పీ వద్ద ప్రస్తుతం ఉన్న నాలుగు యూనిట్ల ద్వారా నాగార్జునసాగర్ నీటిమట్టం 590 అడుగుల వద్ద ఉన్నప్పుడు పూర్తిసామర్థ్యం మేరకు 2,400 క్యూసెక్కుల నీటిని తీసుకునే వీలుంటుందని, అదే 530 అడుగులకు నీటిమట్టం పడిపోయినప్పుడు కేవలం 1,800క్యూసెక్కుల నీరు మాత్రమే తీసుకోవాల్సి వస్తోందన్నారు. తాజా ప్రతిపాదనల ప్రకారం ఐదో యూనిట్ ఏర్పాటు చేస్తే సాగర్‌లో నీళ్ల తక్కువగా ఉన్నప్పుడు సైతం పూర్తిసామర్థ్యం మేర 2,400 క్యూసెక్కుల నీరు తీసుకుంటే వీలు ఉంటుందన్నారు. ఏఎమ్మార్పీ కింద ప్రతిపాదిత ఆయకట్టుతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిత్యం 262 క్యూసెక్కుల నీటిని నేరుగా కోదండాపూర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు పంపించాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వవచ్చన్నారు. మొత్తంగా ఈ పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో 3.20లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు, హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నాలుగు యూనిట్లు సరిపోవడం లేదన్నారు. దీనికి తోడు నాలుగింటిలో ఒక మోటర్ తరచూ మరమ్మతులకు గురవుతోందని, మూడు యూనిట్లే నడుస్తుండటంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరివ్వలేని పరిస్థితి ఉందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రూ.148.30కోట్లతో ప్రతిపాదించిన ఐదో యూనిట్‌కు పరిపాలన అనుమతులు ఇచ్చి యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. తక్కువ ఖర్చుతో 3.20లక్షల ఎకరాల ఆయకట్టును పరిరక్షించే ఈ యూనిట్ తక్షణం ఏర్పాటుకు మంత్రి చొరవ తీసుకోవాలని మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి లేఖలో కోరారు.

జిల్లాకు మంత్రి జగదీ‌ష్‌రెడ్డి చేసిందేమీలేదు

- మంత్రులను విమర్శిస్తే సహించేది లేదు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం కావాలి
- ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, చిత్రంలో గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల మంత్రిగా పనిచేసిన జగదీ‌ష్‌రెడ్డి జిల్లాకు ఏం చేయని దద్దమ్మ అని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ విమర్శించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషిని జీర్ణించుకోలేక జగదీ‌ష్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 18నెలల పాలనలో జిల్లా అభివృద్ధిపై జగదీ‌ష్‌రెడ్డి చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నాయకులే అసలైన దద్దమ్మలని, ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పాలన సాగించిన బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌ది ఫాంహౌస్ పాలన అయితే కాంగ్రెస్‌ది ప్రజాపాలన అన్నారు. ఆ పార్టీకి చెందిన కల్వకుంట్ల కవితనే జగదీ‌ష్‌రెడ్డిని లిల్లీపుట్ అంటూ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. జగదీ‌ష్‌రెడ్డి వల్లే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ నాశనమైందని కవిత అనలేదా అని ప్రశ్నించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోటి రూపాయలు సొంత నిధులతో కాల్వల్లో చెట్లను, పూడికలు తీయించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో భూదందాలు, ఇసుక దందాలు, కంకర దందాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు, సన్నబియ్యం ఇస్తోందన్నారు. డిండి, ఏదుళ్ల ప్రాజెక్టుకు వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కత్తుల కోటి, రాంరెడ్డి, మామిడి కార్తీక్, పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి



నల్లగొండ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు నిరసనగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ప్రపంచ పెద్దన్నగా ట్రంప్ వ్యవహరిస్తూ పలు దేశాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఎండి.సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కృష్ణారెడ్డి, అవుట రవీందర్, దండంపల్లి సరోజ, మన్నెం భిక్షం, పోలే సత్యనారాయణ, కోట్ల అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈనెల 15న ఉదయం 9.30 గంటలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. పతాకావిష్కరణ అనంతరం ప్రజలను ఉద్దేశించి సందేశం వినిపిస్తారని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల శకటాల ప్రదర్శన అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను, పథకాల లబ్ధిదారులకు ఆస్తులను మంత్రి పంపిణీ చేసి ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శిస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులకు ఇప్పటికే కేటాయించిన విధుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ప్రధానంగా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శ ఇచ్చే విద్యార్థులు 9గంటల లోపు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకునేలా చూడాలని డీఈవోను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముఖ్య అతిథులకు పంపించాలని ఆర్డీవోను ఆదేశించారు. వర్షాలతో ఇబ్బందిలేకుండా రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటుచేయాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

డీఈవో భిక్షపతి



మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

చిట్యాల, కట్టంగూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి, ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి నీటితో వంట పాత్రలను శుభ్రపరచాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై ఎఫ్ఆర్ఎస్ హాజరు, టీచర్ డైరీ, పీరియడ్ ప్లాన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిబంధనలు పాటించకపోతే శాఖపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంఈవో సైదానాయక్, ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి, తదితరులు ఉన్నారు. కట్టంగూరులో నిర్వహించిన మండలస్థాయి బోధనోపకరణాల మేళాను డీఈవో సందర్శించారు.

నీటిపారుదల సీఈగా అజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



అజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నీటిపారుదలశాఖ అధికారులు

నల్లగొండ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదలశాఖ రెగ్యులర్ చీఫ్ ఇంజనీర్‌గా వి.అజయ్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేయగా, ఆయన బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని గంధవారిగూడెం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకోగా, నాగార్జునసాగర్ డ్యాం పర్యవేక్షణ ఇంజనీర్ బీవీ.మల్లికార్జున్‌రావు, డిండి సర్కిల్ ఎస్ఈ గోగం శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ రాజారత్నం, పలు డివిజన్ల ఇంజనీర్లు శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
***
మిర్యాలగూడ
నాగార్జునసాగర్, దేవరకొండ
8 www.andhrajyothy.com ● గురువారం 14 ఆగస్టు 2025

చింతపల్లి సాయిసన్నిధిలో నేడు సౌభాగ్యలక్ష్మి వ్రతం

చింతపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సౌభాగ్యలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చనతో పాటు లక్ష గాజుల ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థుల సమస్యలే ఏఐఎస్ఎఫ్ ఎజెండా

మిర్యాలగూడ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యలే ఎజెండాగా ఉద్యమాలు నడిపిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం డివిజన్ మాజీ గౌరవాధ్యక్షుడు పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్‌వార్షికోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం డివిజన్ అధ్యక్షుడు రూపావత్ విష్ణుతో కలిసి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సన్నీ, దర్శనం వినయ్, రాంబాబు, అమృత, ప్రణయ్ పాల్గొన్నారు.

యూజీడీ పనులు త్వరగా పూర్తి చేయాలి

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో చేపట్టిన యూజీడీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ)పనులు త్వరగా పూర్తి చేయాలని బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీయాదవ్ కోరారు. స్థానిక ఎన్నెస్పీ క్యాంపులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన పనులు నింపాదిగా సాగుతున్నాయన్నారు. పలు చోట్ల తీసిన గుంతలలో వర్షపు నీరు నిలవడంతో ప్రమాదాలు జరగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పనుల నిర్వహణ బాధ్యత పబ్లిక్ హెల్త్ శాఖదే అయినప్పటికీ, పట్టణ ప్రజల ఇబ్బందులు గుర్తించి మునిసిపల్ అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వయస్సుల వారికి స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు

మాడ్గులపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో అన్ని వయస్సుల వారికి స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఏపీఎం మధుసూదన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వీవోఏలు, సంఘబంధాల అధ్యక్ష, కార్యదర్శులతో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 60 ఏళ్ల దాటిన మహిళలకు వృద్ధాప్య సంఘాలు, 16-18 ఏళ్ల గల బాలికలకు కిశోర బాలికల సంఘాలతో పాటు ఐదుగురు దివ్యాంగులై పురుషులు, మహిళలతో దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు ఆయా సంఘాలకు సభ్యులను గుర్తించి సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడవెల్లిలో తాగునీటికి తంటాలు

● గ్రామంలో ఖాళీ బిందెలతో మహిళల నిరసన

(ఆంధ్రజ్యోతి-కొండమల్లేపల్లి)

గత ప్రభుత్వం ఇంటింటికీ తాగు నీరు అందించేందుకు ప్రవేశపెట్టిన మిషన్‌భగీరథ పథకం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో అస్తవ్యస్తంగా మారింది. రెండేళ్లుగా మిషన్ భగీరథ నీరు సరిగ్గా రాకపోవడంతో ప్రజలు తాగునీటికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో గ్రామస్థులు ఖాళీ బిందెలతో రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో దాదాపు 520 కుటుంబాలు ఉన్నా యి. మిషన్ భగీరథ నీరు సరిపోను రాకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కొందరు గ్రామస్థులు ప్యూరీ ఫైడ్ వాటర్ కొనుగోలు చేసే స్థోమత లేక బోరు నీటిని తాగుతున్నారు. గ్రామంలో నీటి సమస్య గురించి గ్రామ కార్యదర్శి, నాయకులకు విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


గుమ్మడవెల్లిలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు (ఫైల్)

రెండేళ్లుగా నిలిచిన నీటి సరఫరా

గ్రామం నుంచి కాల్వపల్లికి వెళ్లే దారిలో ఉన్న కాలనీలో దాదాపు రెండేళ్లుగా మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని, మిషన్ భగీరథ ట్యాంక్ ప్రారంభించాక రెండు నెలలు మాత్రమే భగీరథ నీరు వచ్చాయని, అప్పటి నుంచి ఇప్పటి వరకు నీరు రావడం లేదని, దీంతో చేసేది లేక బోరు నీరు తాగుతున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు.

నీటి కోసం 4 కి.మీ. ప్రయాణం

కొందరి ఇళ్లలో బోర్లు లేకపోవడంతో గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న మినీ ట్యాంక్ నుంచి బిందెలతో నీటిని తెచ్చుకుంటున్నట్లు కొందరు గ్రామస్థులు పేర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగడానికి ప్యూరిఫైడ్ నీటి కోసం దాదాపు 4 కి.మీ. దూరం వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు గ్రామంలో సరిపడా మిషన్ భగీరథ నీటిని అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదు



రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదు. తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నాం, ప్యూరిఫైడ్ వాటర్ కొనుగోలు భారంగా ఉంది. గ్రామ కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు. -గుంటోజు లక్ష్మమ్మ, గుమ్మడవెల్లి

రెండేళ్లుగా నీళ్లు రావడం లేదు



మా కాలనీలో మిషన్ భగీరథ నీరు రాక దాదాపు రెండేళ్ల అవుతోంది. అధికారులు, నాయకులకు ఎవరికీ చెప్పినా పట్టించుకోవడం లేదు. దీంతో బోరు నీళ్ల తాగుతున్నాం. మా గోడు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటిని అందించాలి.
-బొడ్డుపల్లి యాదయ్య, గుమ్మడవెల్లి

అధికారుల దృష్టికి తీసుకెళ్తా

గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరిపడా రాకపోవడంతో తాగునీటి సమస్య నెలకొంది. దీంతో కింద ఉన్న కాలనీలకు నీరు వెళ్లడం లేదు. ఇదే విషయాన్ని పై అధికారులు, మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.
- కిరణ్‌కుమార్, గ్రామ కార్యదర్శి, గుమ్మడవెల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి

దేవరకొండ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని దేవరకొండ మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి సూచించారు. మండలంలోని పెంచికల్‌పహాడ్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను బుధవారం ఎంపీడీవో దానియేల్‌తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం తూర్పుపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పీహెచ్‌సీ డాక్టర్ విజయను కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సాగర్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ శ్రీను

మిర్యాలగూడ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వారామారావు అన్నారు. బుధవారం అవంతీపురం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో విద్యా శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై జనవిజ్ఞాన వేదిక, సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు బానిసలైతే యువత లక్ష్యాన్ని చేరుకోలేరన్నారు. కార్యక్రమంలో సమూహ రైటర్స్‌ఫోరం నాయ కులు కస్తూరి ప్రభాకర్, భారత్ బచావో నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు ఉదయ, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ప్రిన్సిపాల్ జాను నాయక్, వైస్ ప్రిన్సిపాల్ రాజరత్నం, అధ్యాపకులు అజయ్‌కుమార్, సక్రు, మంగ్యా నాయక్, యాదయ్య పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : డ్రగ్స్ రహిత సమాజంలో భాగస్వాములు కావాలని కొండమల్లేపల్లి ఎస్‌ఐ అజ్మీరా రమేష్ పేర్కొన్నారు. స్థానిక క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో బుధవారం డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్ బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. అనంతరం విద్యార్థులతో ఎస్‌ఐ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయులు దుండిగళ్ల అశోక్, ఏవో యర్రమద గోవర్ధన్ పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్ : స్థానిక హిల్‌కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడితే కలిగే అనార్థాలను సాగర్ సీఐ శ్రీను నాయక్ విద్యార్థులకు వివరించారు. అనంతరం డ్రగ్స్ వాడమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ముత్తయ్య, అధ్యాపకులు సతీష్ చంద్ర, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా


3వ వార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఆగస్టు 13, (ఆంధ్రజ్యోతి) దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే అన్నారు. దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో రూ.1.81 కోట్లు, 3వ వార్డులో రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు రూ. 50 కోట్ల నిధులు మంజూరైనట్లు చెప్పారు. అంతకుముందు ఉదయం వర్షం కురుస్తున్నప్పటికీ కాలినడకన అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి 11, 13, 14, 15, 16 వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను పేరు, పేరున అడిగి తెలుసుకున్నారు. 13వ వార్డులో లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి పెద్దమ్మ బాగున్నా అని పలుకరించి సమస్యలను తెలుసుకున్నారు. దీంతో పాటుపింఛన్ వస్తుందా లేదా అని తెలుసుకోవడంతో సార్ పింఛన్‌తోపాటు కొత్త రేషన్‌కార్డు వచ్చిందని ఆమె తెలిపింది. మనమరాలు పేరున ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. 14వ వార్డులో మహమ్మద్ గని డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని స్వర్ణముఖి కాల్వ పూడిక తీసి కాల్వపైన స్లాబ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాల్వ పూడికతీసి దుర్వాసన రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం భవిత కేంద్ర ఆవరణంలో మొక్కలు నాటారు. క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమాణారెడ్డి, మునిసిపిల్ కమిషనర్ సుదర్శన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఏఈ రాజు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమునా మాధవరెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ అలంపల్లి నరసింహ, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, ఎండీసీరాజ్‌ఖాన్, ఎండీ యూసుఫ్, అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే దేవరకొండ వార్డు పర్యటనలో భాగంగా కాంగ్రెస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు. త్వరలో పార్టీ కార్యాలయ భవనం నిర్మిస్తామని చెప్పారు.

గౌరికుంట తండా సందర్శన

కొండమల్లేపల్లి : మండలంలోని గౌరికుంటతండా వర్షానికి జలమయంమైన ఇళ్లను ఎమ్మెల్యే బాలునాయక్ బుధవారం పరిశీలించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి తండాను సందర్శించారు. ఇక ముందు వరద నీరు తండాలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు అవసరమైన నిధులు చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరద బాధితుల్లో ఎవరైనా అర్హులు ఉంటే వారికి ఇందిరమ్మ ఇళ్ల వచ్చే విధంగా చూస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో బాలరాజురెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఆర్‌ఐ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, రమావత్ భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

వరినారు మడిలో కేసీఆర్ పేరు


కేసీఆర్ అనే పేరుతో వరినారు రూపొందించిన రైతు రమేష్‌నాయక్

దామరచర్ల, ఆగస్టు 13((ఆంధ్రజ్యోతి): మండలంలోని గణేష్‌పాడు గ్రామానికి చెందిన రాత్ల రమేష్‌నాయక్ తన పొలంలో మాజీ సీఎం కేసీఆర్ మీద అభిమానంతో వరినార్లతో కేసీఆర్ అనే ఇంగ్లిష్ అక్షరాలతో రూపొందించాడు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం కృషి చేశారని గుర్తు చేసుకున్నాడు.

పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

మిర్యాలగూడ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అకారణంగా దుర్భాషలాడిన గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వేములపల్లి వార్డు మాజీ సభ్యుడు పుట్టల సందీప్ కుమార్ కోరారు. ఈ మేరకు మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బోనాల నిర్వహణ కోసం గ్రామపెద్దలు పంచాయతీ జి.శ్రవణ్‌కు చందాలు ఇచ్చారని అన్నారు. విరాళాల జాబితాను వాట్సప్ గ్రూప్‌లో పెట్టమని అడిగితే ఆయన నోటికి వచ్చినట్లు తిట్టారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన రికార్డు కూడా సబ్‌కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రాహుల్ : బీజేపీ

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ ఇండస్ట్రియల్ సెల్ జిల్లా కన్వీనర్ తల్లం అశోక్ విమర్శించారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సీజన్‌లో కాంగ్రెస్ ఏదో ఒక అంశం తెరమీదకు తెచ్చి సభ జరగకుండా చేస్తుందన్నారు. ఓటరు జాబితా సవరణ అంశంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడటం, ఓటు చోరీ అంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఆయన వెంట పారిశ్రామిక, కార్మిక సంఘ నాయకులున్నారు.

ఓట్లు తొలగించడం సరికాదు : యూత్ కాంగ్రెస్

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం బిహార్ రాష్ట్రంలో లక్షలాది ఓట్లను తొలగించడం సరికాదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్ల తొలగింపు చర్యను అడ్డుకునేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి యువత జాతీయ నాయకత్వం ప్రారంభించిన వెబ్ పోర్టల్‌లో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎస్ఎంఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. సమావేశంలో శివ, రాజునాయక్, పవన్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చర్యలు

డిండి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు. మండలంలో బుధవారం పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేటు లేని 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నంబర్ లేని వాహనాలను నడపడం చట్ట ప్రకారం నేరమని వాహనదారులకు కౌన్సిలింగ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎడతెరపి లేని వర్షం

- తుంగపహాడ్- మాటూరు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం
- పలు మండలాల్లో అలుగుపోస్తున్న చెరువులు
- పల్లపు ప్రాంతాలు జలమయం


త్రిపురారం మండలంలో నీట మునిగిన వరి చేలు

మిర్యాలగూడ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. బుధవారం పలు మండలాల్లో మోస్తరు వర్ష పడింది. వాగులు పొంగి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాలతో కొన్నిచోట్ల పంటపొలాలు నీట మునిగాయి. నీరు రోడ్లపైకి చేరి వాహనాల రాకపోకలకు అంతరా యం ఏర్పడింది. మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ -మాటూరు అడవి దేవులపల్లి రోడ్డులో లావూడితండా-రామన్నపేట గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెనపై భారీ వరద ప్రవహించడంతో చెన్నాయి పాలెం, మాటూరు తదితర పలు గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చెరు వులు నిండి అలుగుపోస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

నీట మునిగిన రోడ్లు

దామరచర్ల : మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. పలు చోట్ల రోడ్లు నీటితో నిండిపోయాయి. దామరచర్ల మండల కేంద్రం శివారులోని జాన్‌పహాడ్‌కు వెళ్లే రోడ్డులోని కల్వర్టుపై నుంచి ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన నీరు ప్రవ హిస్తుం డడంతో కొంత సమయం రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహం తగ్గడంతో తిరిగి ప్రయాణికులు తమ రాకపోకలు సాగించారు. అదే విధంగా కల్వర్టుకు సమీపంలోని సుమారు 20 ఎకరాల మేరకు వరిపొలం నీటిలో మునిగిపోయింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా వీధులు బురదమయమయ్యాయి. మండల కేంద్రం శివారు లోని మూసీ నది నీటి ప్రవాహం పెరిగింది. దీంతో జాలరులు పెద్ద ఎత్తున చేపల వేటను కొనసాగిస్తున్నారు.

నిడమనూరు చెరువు పరిశీలన

నిడమనూరు : మండల కేంద్రంలోని నల్లచౌట చెరువును బుధవారం తహసీల్దార్ జంగాల కృష్ణయ్య పరిశీలించారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగుపోస్తున్న నేపథ్యంలో చెరువును పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బంకాపురం కల్వర్టు వద్ద వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తున్న చిలుకల వాగును కూడా పరిశీలించారు. కల్వర్టును వరదనీరు ముంచెత్తడంతో వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిపివేశారు. కార్యక్రమంలో మోసాల శ్రీను, చర్క శ్రీను ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ టౌన్ : భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. పట్టణ ప్రజలు అవసరాల కోసం హెల్ప్ లైన్ నంబర్ల(96662900488, 9182800123 సంప్రదించాలని సూచించారు.

● వేములపల్లి : మూసీ నదికి భారీగా వరద ప్రవాహం వస్తున్నందున మూసీ పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మూసీకి భారీగా వరద రావడంతో సమీపంలోని చెరువులు, కుంటలు భారీగా అలుగుపోస్తున్నాయన్నారు. ఆమనగల్లు చెరువు భారీగా అలుగుపోయడంతో లక్ష్మీదేవిగూడెం గ్రామ శివారులోని లోలెవల్ వంతెన పైకి భారీగా వరద నీరు వస్తున్నందున ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని ఆయన సూచించారు.

సాగర్‌లో హర్ ఘర్ తిరంగా యాత్ర


తిరంగా యాత్ర ర్యాలీని నిర్వహిస్తున్న యువకులు

నాగార్జునసాగర్, ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు బుధవారం నాగార్జునసాగర్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రబోయిన రాజు ఆధ్వర్యంలో సాగర్‌లో హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్ర హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాల వద్ద నుంచి బస్టాండ్ మీదుగా పైలాన్ కాలనీ గాంధీ బజార్ వద్ద నుంచి బైపాస్ రోడ్డు నుంచి ఫిల్లర్ వరకు సాగింది. కార్యక్రమంలో నాయకులు రాందాసు, గణేష్ తంగరాజు, రమణయ్య, సుమ, పద్మారెడ్డి, విక్రం, స్థానిక యువత పాల్గొన్నారు.

గురుకులాల్లో భోజనం ఎలా?

(5వ పేజీ తరువాయి)

చిరు వ్యాపారులకు లేకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరుకుల సరఫరా విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వారు ఆందోళన బాటపట్టారు. వీరితోపాటు వంట ఏజెన్సీ నిర్వాహకులు సైతం సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో జిల్లాలోని ఆయా గురుకుల పాఠశాలలకు నిత్యావసర సామగ్రి, కూరగాయలు, పండ్లు, మాంసం సరఫరా నిలిచింది. వంట చేసేవారు కూడా సమ్మెకు వెళ్లడంతో అధికారులు ప్రత్యామ్నాయంపై దృష్టి సారించారు. జిల్లా, మండల స్థాయిలో కూరగాయలు ఇతర సరుకులు సరఫరా చేయడం అంతా సులువు కాదనేది కాంట్రాక్టర్ల వాదన. మెనూ ప్రకారం మొదటి, మూడో ఆదివారం మధ్యాహ్న భోజనంలో మాంసం పెట్టాలి. అంటే ఆరోజు ఉదయమే మాంసాన్ని సరఫరా చేయాలి. మండల యూనిట్‌గా మాంసం టెండర్ ఒక్కరికే అప్పగిస్తే ఆ మండలంలో ఉండే పలు పాఠశాలలకు క్వింటాళ్ల కొద్దీ మాంసం ఒకే వ్యక్తి సరఫరా చేయడం సాధ్యం కాదని చిన్న కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. దీంతో పాటు జిల్లా యూనిట్‌గా పాఠశాలలకు కిరాణ సామగ్రి కాంట్రాక్ట్ దక్కించుకునే వ్యక్తి అన్ని సరుకులను సజావుగా అందించే పరిస్థితి కూడా ఉండదు. స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్లయితేనే అవసరమైన సామగ్రిని సకాలంలో చేరవేస్తారని, ఏదైనా వస్తువు అవసరం పడినా, తగ్గినా అప్పటికప్పుడే సర్దుబాటు చేసే వీలుంటుందని చిన్న కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. ఒకే కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగిస్తే సరుకుల రవాణా కష్టమవుతుందనే వాదన వినిపిస్తోంది.

వ్యవసాయానికి నష్టం కలిగించే చట్టాలను రద్దు చేయాలి : సీపీఎం

వేములపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి నష్టం కలిగించే చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, వ్యవసాయ, కార్మిక విధానాలను నిరసిస్తూ ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను మండలకేంద్రంలో బుధవారం దహనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ దిగుమతులపై అమెరికా విధిస్తున్న 50శాతం సుంకాలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, వడ్డెగాని సైదులు, వీరయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

సుంకాలను రద్దు చేయాలి

దేవరకొండ : భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మైనోద్దిన్ డిమాండ్ చేశారు. సీపీఐ, రైతు సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడి ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, పల్లా రంగారెడ్డి, ఆంజనేయులు, మైనోద్దిన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



దేవరకొండలో ట్రంప్, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న రైతు సంఘం, ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు.